## 24 గంటల్లో 582 మందికి పాజిటివ్



2లో..


నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES


## షెడ్యూల్ ప్రకటించిన ఈసీ




2లో..


వరంగల్ శుక్రవారం 06-08-2021 సంపుటి : 17 సంచిక : 105 పేజీలు : 10 రూ॥ 5.00


# ఒట్టు గట్టుమీదకేనా..?

- హుజూరాబాద్‌లో వింత రాజకీయం
- కాంగ్రెస్ తెలంగాణ ఇస్తే టీఆర్ఎస్‌కు ఓటేసినం!
- దళిత బంధు కేసిఆర్ ఇస్తే, ఈటెలకు ఓటేస్తం!
- దళిత బంధు అవగాహన సదుస్సుకు ఊరికే ఎందుకొస్తం?
- ఆ పైసలొచ్చినప్పుడు సూద్దాంపో...ఉట్టిగైతే రాం?
- నాయకులకు చుక్కలు చూపిస్తున్న జనం







కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విశ్లేషణ కర్త)
8297779999,9908658888


**హైదరాబాద్,నేటిధాత్రి:** నీవు నేర్పిన విద్యే నీరజాక్ష...అని అన్నట్లే వుంది. ప్రజలు కూడా ఎంతో తెలివిగానే ఆలోచిస్తున్నారు. ఎన్నికలొస్తే గాని జనం బాట పట్టని నాయకులను ఆటాడుకుంటున్నారు. ఏది చెప్పాలనుకున్నా మొహం మీదే చెప్పేస్తున్నారు. శషభిషలు ఏమీ లేవు. చెప్పాలనుకున్నది చెబుతున్నారు. అనాలనుకున్నది అనుంటున్నరు. జనం మూడును స్పష్టంగా తెలియజేస్తున్నారు. ఇది అధికార తెరాసకు ముచ్చెమటలు పట్టిస్తోంది. పైకి ఎంత మేక పోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా....లోలోన ఎంతో మధనపడుతున్నట్లే కనిపిస్తోంది. ప్రజలను తక్కువగా అంచనా వేసుకోవడం అంత మంచిది కాదన్న సంగతి ఇప్పుడిప్పుడే పార్టీలకు కూడా తెలిసి వస్తోంది. తెలంగాణ వచ్చింది. తెచ్చింది. కొట్లాడింది. అనుకుంటూ లెక్కలేసుకొని మళ్లీ తెలంగాణను పాత వాళ్ల చేతిలో పెట్టుడెందుకుని మొత్తం తెలంగాణ సమాజం ఒకే రకమైన ఆలోచన చేసింది. తెరాసకు పట్టం కట్టింది. కాని తెరసలో కొంత మంది నేతలు ప్రజలకు తమ పార్టీ తప్ప దిక్కులేదన్నంత స్థాయికి చేరుకున్నారు. అయినా ప్రజలు ఒక్క కేసిఆర్‌ను మాత్రమే చూసుకున్నారు. వేసే ప్రతి ఓటు కూడ ఆయనకే అనుకున్నారు. గతంలోనే ముందస్తు ఎన్నికల ముందు కూడా చాలా నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలకు ప్రజలు చుక్కలు చూపించారు. కాని తిరిగి మళ్లీ కేసిఆర్‌కే పట్టం కట్టారు. ఎదిరించిన ప్రజలు కూడా గెలిపించాల్సిందే తప్ప ప్రత్నామ్నాయం లేదన్నంతగా తెరాస ఎమ్మెల్యేలు, నాయకులు చేస్తున్న పనులు ప్రజల్లో పార్టీ మీద నమ్మకం సన్నగిల్లేలా చేస్తోంది. ఆఖరుకు ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చి, అమలు చేయడానికి సన్నద్ధమైన దళిత బంధు పథకం కూడా అమలౌనప్పుడు చూద్దామన్నంతగా పెదవి విరిస్తున్నారంటే

2లో..

## మాట నిలుపుకున్న సీఎం

- వాసాలమర్రి గ్రామ దళితుల ఖాతాల్లో దళిత బంధు జమ
- హర్షం వ్యక్తం చేస్తున్నా దళిత కుటుంబాలు
- బుధవారం వాసాలమర్రి పర్యటనలో సీఎం హామి
- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



2లో..

**హైదరాబాద్ ,నేటిధాత్రి:** దత్తత గ్రామం వాసాలమర్రి దళితులకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెట్టుకున్నారు. నిన్న ఇచ్చిన హామీ మేరకు ఇవాళ ఆ గ్రామానికి దళిత బంధు నిధులను విడుదల చేశారు.

## దేశ చరిత్రలో నిలిచిపోయే రోజు

- ఆగష్టు 5 వ తేదికి ప్రత్యేక స్థానం
- ఈ రోజు జమ్మూకు ప్రత్యేక హెూదా, రామమందిర నిర్మాణ భూమి పూజ
- హాకీలో ఒలింపిక్స్ విజయం ఇదే రోజు కావడం విశేషం
- వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని నరేంద్ర మోది



**ఢిల్లీ ,నేటిధాత్రి:** ఆగస్టు 5ను దేశ చరిత్రలో నిలిచిపోయే రోజుగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇదే రోజున.. రెండేళ్ల క్రితం జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హెూదా కల్పిస్తున్న అధికరణం 370 రద్దు, గతేడాది అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రామ

2లో..

# తెరపైకి తెలంగాణ ద్రోహులు

## రెండు మూడు రోజుల్లో పాదయాత్ర పునఃప్రారంభం

- ఉద్యకారులను కనుమరుగు చేసేందుకు తెరాస కుట్రలు
- రాళ్లదాడి చేసిన కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్సీ
- ఉద్యమకారులు ఆలోంచించాల్సిన సమయమిది
- హుజురాబాద్ ఉప ఉన్నికతో కేసిఆర్‌కు హామీలు గుర్తొచ్చాయి
- నాయకులకు ఖరీదు కట్టి కొంటున్నరు
- ఇప్పటికే హుజురాబాద్‌లో రూ. 150 కోట్ల ఖర్చు
- ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన తర్వాత మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఈటల



**హైదరాబాద్,నేటిధాత్రి:** రాష్ట్రంలో ఉద్యమకారులంతా కనుమరుగవుతూ తెలంగాణ ద్రోహులంతా తెరపైకి వచ్చారని మాజీ మంత్రి, భాజపా నేత ఈటల రాజేందర్ అన్నారు. మానుకోటలో ఓదార్పు యాత్ర సమయంలో ఉద్యమకారులపై రాళ్లదాడి చేసిన వ్యక్తికి ప్రాధాన్యం కల్పించారని ఆక్షేపించారు. రాళ్లదాడి చేసిన కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీగా నియమించారన్నారు. ఈ విషయంపై తనతో కలసి పనిచేసిన ప్రతి ఉద్యమకారులు ఆలోచించాలని

# కథనాలు నిజమైతే వ్యవహారం తీవ్రమైందే

- పెగాసస్ పిటీషనర్లు పిటీషన్ కాపీలను ప్రభుత్వానికి అందించండి
- పెగాసస్ వ్యవహారంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు
- విచారణ మంగళవారానికి వాయిదా




2లో..

**దిల్లీ,నేటిధాత్రి:** దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్న పెగాసస్ స్పైవేర్ అంశంపై గురువారం సుప్రీంకోర్టు విచారణ జరిగింది. 'వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలు నిజమైనవే అయితే ఈ వ్యవహారం చాలా తీవ్రమైంది' అంటూ విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్లు తమ పిటిషన్ కాపీలను ప్రభుత్వానికి అందించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం సూచించింది. దీనిపై తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది...ఆ సమయంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు కూడా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది...పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు పెగాసస్ హ్యాకింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే... పెగాసస్ లక్ష్యంగా చేసుకున్నవారిలో 300 మందికిపైగా భారతీయులు ఉన్నారు. వారిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్

# గ్రానైట్ దందాపై ఈడీ కొరడా

- 9 గ్రానైట్ కంపెనీలపై రూ.749 కోట్ల పెనాల్టీ.
- సీబీఐ కూడా రంగంలోకి దిగే అవకాశం.
- వందల కోట్లు ఎగ్గొట్టడంపై అమిత్ షా సీరియస్
- బండి సంజయ్‌తో ప్రత్యేకంగా చర్చించిన షా
- సంజయ్-షా భేటీ తర్వాత విచారణ వేగవంతం
- గ్రానైట్ అక్రమ దందాపై ఇప్పటికే ఎన్జీవోలు, ప్రైవేటు వ్యక్తుల ఫిర్యాదులు
- ప్రజాదాయాన్ని కొల్లగుడుతూ రాష్ట్ర రాజకీయాల్నే శాసిస్తున్న గనుల అక్రమార్కులు



కరీంనగర్ జిల్లాలో అక్రమంగా మైనింగ్ చేస్తూ వందల కోట్ల రూపాయల రాయల్టీ ఎగవేస్తున్న కంపెనీలపై ఈ.డీ. కన్నెర్రచేసింది. జిల్లాలోని 9 గ్రానైట్ కంపెనీలపై 749 కోట్ల రూపాయల పెనాల్టీ విధించిం ది.2019లో బేజీపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ శ్రీ బండిసంజయ్ కుమార్ రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ గ్రానైట్ మైనింగ్ పై కేంద్ర హెూం శాఖ, ఆర్థిక

## తాజా విస్తరణతో అమెజాన్




**హైదరాబాద్,నేటిధాత్రి:** దేశ వ్యాప్తంగా ఫుల్‌ఫిల్ సెంటర్ల విస్తరణలో భాగంగా ప్రముఖ ఈ-కామర్స్ కంపెనీ అమెజాన్ రాష్ట్రం లో మరో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేయనుంది. ఈ కేంద్రాన్ని హైదరాబాద్ సరిహద్దు ప్రాంతంలోని సిద్దిపేట జిల్లా ములుగు మండలంలో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే మేడ్చల్‌లో ఉన్న ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను అదనంగా ఒక లక్ష చదరపు అడుగులతో మొత్తంగా నాలుగు లక్షల చదరపు అడుగులతో స్టోరేజ్ కెపాసిటీపి పెంచింది.

# దళితుల మనోభావాలతో కేసిఆర్ చెలగాటం

**హైదరాబాద్,నేటిధాత్రి:** దళితుల మనోభావాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ చెలగాటమాడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడే ఆయనకు ఎస్సీలు గుర్తొస్తారని విమర్శించారు. కేసీఆర్ తొలివిడతలో ఎస్సీకి డిప్యూటీ సీఎం ఇచ్చారని, రెండోసారి గెలిచిన తర్వాత అది కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీలకు మూడెకరాల భూమి ఇస్తామని మాట తప్పారు. ఏడేళ్లలో దళితు లకు కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు చేయలేదు. కేసీఆర్ పాలనలో దళితులపై ప్రేమ ఉన్నట్లు కనిపించడం లేదు. ఉద్యోగాల భర్తీ చేయకుండా దళితులకు అన్యా యం చేస్తూ, దళిత బంధు అమలు చేస్తున్నా రు. బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం దళితు లకు 35వేల ఉద్యోగాలు ఇవ్వకుండా కేసీఆర్ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని విమ ర్శించారు.



- ఎన్నికలప్పుడే ఎస్సీలపై ప్రేమ
- నిజంగా చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గంలో స్థానాలేవి..?
- ఉద్యోగాలివ్వకుండా దళితులకు అన్యాయం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉపముఖ్యమంత్రి పదవి ఎందు కివ్వరని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.ఆయనకు ఆ అర్హత లేదా? అని అన్నారు.

## పరిశ్రమల శాఖపై మంత్రి కేటీఆర్ సమీక్ష

**హైదరాబాద్,నేటిధాత్రి:** పరిశ్రమల శాఖ కార్యకలాపాల పైన ఆ శాఖ మంత్రి కే. తారకరామారావు గురువారం టీఎస్ఐఐసీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఉన్న పారిశ్రామిక పార్కుల అభివృద్ధి పైన సమీక్ష జరిపిన కేటీఆర్, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా నూతన పారిశ్రామిక పార్కుల్లో కాలుష్య నియంత్రణ కోసం అవసరమైన చర్యలను ఇప్పటినుంచే సిద్ధం చేసేలా పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో కలిసి పనిచేయాలని సూచించారు.ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పరిశ్రమలను నగరం బయటకు తరలించేలా జరుగుతున్న ప్రయత్నాలను కూడా మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశ్రమల తరలింపు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఈ దిశగా పరిశ్రమల శాఖలో ఉన్న వివిధ డైరెక్టర్లు తమ



## మలన్నను విచారించిన పోలీసులు

- 5 గంటల పాటు చిలకలగూడ పీఎస్‌లో విచారణ
- 8న మరోమారు హాజరు కావాలన్న అధికారులు
- హైకోర్టు ఆశ్రయిస్తామని మల్లన్న వెల్లడి



2లో..

**సికింద్రాబాద్ ,నేటిధాత్రి:** చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో తీన్మార్ మల్లన్నను పోలీసులు 5గంటల పాటు విచారించారు. అనంతరం విడుదల చేశారు. ఈనెల 8న మరోసారి విచారణకు హాజరు కావాలని తెలిపారు. పోలీసుల విచారణకు సహకరిస్తానని ఈ సందర్భంగా మల్లన్న స్పష్టం చేశారు.తన ప్రతిష్ఠకు భంగం కలిగించిన తీన్మార్ మల్లన్న అలియాస్

## జయశంకర్ సార్ కలగన్న తెలంగాణే లక్ష్యంగా పనిచేస్తాం : కేసిఆర్



**హైదరాబాద్ ,నేటిధాత్రి:** ఆగస్టు 6వ తేదీ. తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య జయశంకర్ సార్ జయంతి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆచార్య జయశంకర్ త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడుగా, ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ జన హృదయాల్లో సదా నిలిచి ఉంటారని సీఎం కేసీఆర్ తెలిపారు. సబ్బండ వర్గాల సమగ్రాభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని తెలిపిన ప్రొ.జయశంకర్ ఆశయాలను తెలంగాణ ప్రభుత్వం వొక్కొక్కటిగా నెరవేరుస్తున్నదని

# ఒట్టు గట్టుమీదకేనా...?

మొదటిపేజి తరువాయి

జనం నమ్మకం ఎంత దూరంపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఇదే వరసులో జనం అనుకుంటున్న మాటలు ఎలా వున్నాయో చూద్దాం...

## కాంగ్రెస్ ఇస్తే...కారుకు ఓటేయలేదా..?

తెలంగాణ కోసం అప్పటి ఉద్యమ కారుడు, నేటి ముఖ్యమంత్రి కేసిఆర్ ముందటపడకపోతే, ఉద్యమం చేయకపోతే, పోరాటం చెయ్యకుంటే తెలంగాణ వచ్చేది కాదు. ఇది ప్రజల్లో బలంగా నాటుకుపోయిన నమ్మకం. తెలంగాణ ఇస్తే పార్టీ పరిస్థితి ఏమౌతుందో తెలిసి, కూడా తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ ఇస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఖచ్చితంగా భూస్థాపితమౌతుందన్న సంగతి తెలిసి కూడా ఎంతో ధైర్యం చేసింది.ఇచ్చిన మాట తప్పడం అన్నది ప్రజాస్వామ్య స్పూర్తికి విరుద్దమని కాంగ్రెస్‌పార్టీ నమ్మింది. పైగా ఒకసారి తెలంగాణ ప్రకటన చేసి, మళ్లీ వెనక్కి తీసుకోవడం అన్నది సరైంది కాదని గుర్తించి, ఒక ప్రాంత ప్రజల బలమైన కాంక్షను కాదనే హక్కు ఎవరికీ లేదని తెలంగాణ ఇచ్చింది. నిజానికి ఆ సమయంలో తెలంగాణ ఇవ్వకపోతే కాంగ్రెస్‌ను అడిగేవారు లేరు. కాకపోతే అవే ఉద్యమాలు సాగుతుండేవి. తర్వాత వచ్చిన బిజేపి తెలంగాణ ఇచ్చేనో లేదో తెలియదు. ఎందుకంటే గతంలో 1998లో బిజేపి ఒక ఓటు రెండు రాష్ట్రాల కాకినాడ తీర్మాణం మర్చిపోయి, అప్పటి ఉప ప్రధాని ఎల్.కే. అద్వానీ హైదరాబాద్ వచ్చి, రాజధాని నగరం వున్న ప్రాంతం ప్రత్యేక రాష్ట్రం కోరడం ఏమిటని ప్రశ్నించి పోయిన విషయం తెలిసిందే. అందువల్ల బిజేపి ఇచ్చునో లేదో తెలియదు. కాని కాంగ్రెస్ ఇచ్చింది. తన గొయ్యి తీసుకోవాల్సివస్తుందని తెలిసి మరీ ఇచ్చింది. కాని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కన్నా, తెలంగాణ తెచ్చారనుకున్న కేసిఆర్‌నే తెలంగాణ జనం నమ్మారు. పట్టం కట్టారు. అధికారంలోకి తెచ్చారు. ఆయననైతే తెలంగాణ ఆత్మగౌరవం కాపాడుతారని అనుకున్నారు. 2014లో గెలిపించారు. ముందస్తుకు వెళ్లినా తిరుగులేని మెజార్టీని కట్టబెట్టి మళ్లీ తెరాసను గెలిపించారు. కాంగ్రెస్‌పై జనం అదే సీత కన్ను వేశారు.

## హుజూరాబాద్‌లో ఇదే అనుసరించనున్నారా..?

నిన్న నీపై చూపిన జాలే నేడు పాత రోజులు గుర్తు చేస్తాయని ఓ సామెత. తెలంగాణలో తెరాస ఉద్యమం చేస్తే, అందులోనూ అధికారంలో వుండి కూడా నాడు కాంగ్రెస్ ఎంపిలు చేసిన ఉద్యమాన్ని గౌరవిస్తూ , డిల్లీ స్థాయిలో అన్ని పార్టీలను ఒప్పించి, మెప్పించి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్. కాని జనం నమ్మింది తెరాస. ఇప్పుడు హుజూరాబాద్‌లో త్వరలో రానున్న ఉప ఎన్నిక విషయంలో ఇదే జరగున్నదని అనుకుంటున్నారు. గత ఏడాదే ప్రభుత్వం దళిత్ ఎన్‌పవర్ మెంటు అనే ప్రత్యేక కార్యక్రమం కింద కొత్త స్కీమ్ తెవాలని అనుకున్నది. కాకపోతే కరోనా వల్ల దాని ప్రక్రియకు అడుగులు పడలేదు. కాని ఇంతలో వచ్చిన హుజూరాబాద్ ఉప ఎన్నికల పుణ్యమా అని ఆ పథకం తెరమీదకు వచ్చింది. ఇది ఇప్పుడు ప్రకటించడం తెరాసకు స్వయం కృతాపరాధమౌతుందేమో! అన్న అనుమానం చాలా మంది వ్యక్తం చేస్తున్నారు.ఇదే పథకం తెరాసకు భస్మాసుర హస్తమౌతుందా? అని సొంత పార్టీ నేతలే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడికెళ్లినా ఇదే సమాధానం వస్తుందని అధికార తెరాస నాయకులు తలలు పట్టుకుంటున్నారు. కాంగ్రెస్ ఇస్తే తెరాసకు నాడు ఓటు వేసినట్లు, దళిత బంధు తెరాస ప్రభుత్వం ఇచ్చినా, అందుకు కారణమైన వారి వైపే నిలుస్తామన్న మాట నియోజకవర్గంలో వినిపిస్తుందన్న ఇంటలిజెన్స్ రిపోర్టు ప్రభుత్వానికి మరింత తలనొప్పిని తెచ్చిపెడుతుందంటున్నారు. దళిత బంధు పథకం పైలెట్ ప్రాజెక్టు కింద హుజూరాబాద్‌లో మొదట అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించగానే, వచ్చిన విమర్శలను తాము లెక్క చేయమన్నట్టు మాట్లాడిన ముఖ్యమంత్రి కేసిఆర్ ముందు వాసాల మర్రి ప్రజలకు వరం ప్రకటించారు. అంటే భవిష్యత్తులో తాను పోటీ చేయాలనుకుంటున్నట్లు వస్తున్న వార్తలు వస్తున్న ఆలేరు నియోజకవర్గంలో దీనికి శ్రీకారం చుట్టారు. కాని హుజూరాబాద్ నియోజకవర్గం మొత్తానికి అమలు చేస్తామన్నారు. అందుకే రూ. 2వేల కోట్లుఖర్చు చేయనున్నారు. అయినా ఈ పథకం రావడానికి కారణం ఈటెల అన్న మాటలు వినిపించడం గమనార్హం.

## పథకం అవగాహనకు వచ్చినా సరే..ఊరికే రాం?

ఆ పైసలు ఎప్పుడొస్తాయెూ తెలియదు. ఇప్పుడు వచ్చినందుకు ఏమిస్తారో..చెప్పండి అన్న మాటలే వినిపిస్తుండడం తెరాస నాయకులను కలవరానికి గురిచేస్తున్నాయి. ప్రజలు ఇలా ఆలోచిస్తారని వారు ఆలోచించలేదు. ఇలాంటి పథకం అమలు అనగానే ఎన్ని రోజులైనా సరే అవగాహనా సదస్సులకు ఉచితంగా వస్తారని అనుకున్నారు. కాని రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య జనం పని పాట లేకుండా రావడానికి సిద్దంగా లేరన్నది తేలిపోయింది. తెరాస నాయకుల్లో నిస్తేజం ఆవహిస్తోంది.

## ఒట్టు గట్టు మీద పెట్టుడెంత సేపు..?

ఇది మరీ విచిత్రమైన పరిస్థితి. నిజానికి ఓటు తమకే వేయాలని అభ్యర్థించడం వేరు. మాకే ఓటు వేస్తామని ఒట్టేయించుకోవడం తప్పు. అది భహిరంగంగా కొంత మందితో ప్రతిజ్ఞలు చేయించడం నేరం. అయినా కొంత మంది నేతలు ప్రజల చేత ఇలాంటి ఒట్లు వేయిస్తున్న సంగతి చూస్తూనే వున్నాం. అయితే ఒట్టేయించుకొని నాయకులు అటు వెళ్లగానే, ఇటు నవ్వుకుంటూ ఒట్టు తీసి గట్టుమీద పెట్టుడు మాకు తెల్వదా అంటున్నారట. ఇదీ ఇప్పుడు హుజూరాబాద్‌లో వున్న అసలు పరిస్థితి అని అంటున్నారు. చూద్దాం రోజులు గడిస్తే, ఇంకా ఎన్ని చిత్ర విచిత్రాలు వినాల్సివస్తుందో..చూడాల్సివస్తుందో..!

# పరిశ్రమల శాఖపై మంత్రి కేటీఆర్ సమీక్ష

మొదటిపేజి తరువాయి

పరిధిలో ఉన్న పరిశ్రమల తరలింపు వ్యవహారాలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారుల బృందం పర్యటించి నగరంలో ఉన్న పరిశ్రమలకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రానికి గత ఏడు సంవత్సరాల్లో భారీగా పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో నూతన పరిశ్రమల్లో తెలంగాణ స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలపైనా కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరిశ్రమల శాఖలో ఉన్న వివిధ విభాగాల వారీగా ఆయా డైరెక్టర్లతో రాష్ట్రానికి రానున్న పెట్టుబడి ప్రపోజల్స్, వాటి పురోగతిని మంత్రి చర్చించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శితో పాటు టీఎస్‌ఐఐసీ చైర్మన్ బాలమల్లు, పరిశ్రమల శాఖ కమిషనర్ మాణిక్ రాజ్, టీఎస్‌ఐఐసీ ఎండీ వెంకట నరసింహా రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో వెనకబడిన బిసి బహుజనులను ఆదుకోవాలి

**వరంగల్ అర్బన్ ,నేటిధాత్రి:** తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం సమావేశం వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు గోగికార్ క్రాంతి కుమార్ అధ్యక్షతన కాశిబుగ్గలో జరిగినది ముఖ్య అతిదిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్ విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనకబడిన బిసి బహుజనులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని కోరారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసిలు విద్యా ఉద్యోగం ఉపాధి ఆర్థికంగా రాజకీయ రంగాలలో ఈ య్నెక్క వర్గాల అభివృద్ధి పాలక ప్రభుత్వాలు కృషి చేయలేదని బిసిలు తమ హక్కుల సాధనకోరకు అనేక సార్లు వివిధ నిరసన కార్యక్రమాలు చేస్తూనే పాలకులకు వినతులు ఇచ్చారని కాని వాటిని పట్టించుకోలేదని తెలంగాణ ఉధ్యమంలో అలుపేరుగని పోరాటం చేసిన బిసిలకు స్థానిక సస్థలలో రిజర్వేషన్లు జనాభా ధామాషా ప్రకారం లేవని ఇక బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్ లు లేవు కాబట్టి బిసిలకు రాజకీయ పార్టీల పదవులలో మరియు చట్టసభలలో ఇంతవరకు అధుగుపెట్టని బిసి కుల సంఘాలకు అవకాషం కల్పిస్థూ ప్రస్థుతం ఆరు ఎంఎల్‌సి స్థానాలలో కార్పోరేషన్ చైర్మన్ లలో బిసిలకు కేటాయించాలని



ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దొడ్డిపాటి శేఖర్,ఐ బహ్మాచారి,అరికాల రవిందర్

# కథనాలు నిజమైతే వ్యవహారం తీవ్రమైందే

మొదటిపేజి తరువాయి

కిశోర్, తృణమూల్ అధినేత్రి మమతాబెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ, పలువురు కేంద్రమంత్రులు, పాత్రికేయులు ఆ జాబితాలో ఉన్నట్లు తెలిసింది. తాజాగా సుప్రీంకోర్టు రిజిస్ట్రార్లుగా పనిచేసిన ఇద్దరు ఫోన్లూ హ్యాకింగ్ జాబితాలో కనిపించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పెగాసస్‌పై పార్లమెంట్ వేదికగా విపక్షాలు ఆందోళన చేపడుతున్నాయి. దీంతో ఉభయ సభలూ వాయిదా పడుతూ వస్తున్నాయి. మరోవైపు ఈ అంశంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై తాజాగా విచారణ జరిగింది. ఇందులో భాగంగా పిటిషనర్ల తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. “ఫోన్ల ట్యాపింగ్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా చేపడతారని తెలుసు. కానీ ఇక్కడ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్న వారిపై జరుగుతోంది. ఇది రాజ్యాంగబద్ధత, నేరతత్వానికి సంబంధించింది” అని పేర్కొన్నారు

# తెరపైకి తెలంగాణ ద్రోహులు

మొదటిపేజి తరువాయి

కోరారు. అనారోగ్యం నుంచి కోలుకుని అపోలో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం ఈటల మీడియా సమావేశం నిర్వహించారు. తనకు మెరుగైన వైద్యం అందించారంటూ అపోలో యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గత ఎన్నికల్లో తనను ఓడించేందుకు ప్రయత్నించారని ఈటల పునరుద్ఘాటించారు. త్వరలో జరగనున్న హుజూరాబాద్ ఉప ఎన్నికలో గెలిచేందుకు సీఎం కేసీఆర్ వేల కోట్ల రూపాయలను నమ్ముకున్నారని ఆరోపించారు. ఒక్కో నాయకుడికి ఖరీదు కట్టి కొనుగోళ్ల పర్వానికి తెరలేపారన్నారు. ఇప్పటికే హుజూరాబాద్ నియోజకవర్గంలో రూ. 150కోట్లను నగదు రూపంలో ఖర్చు చేశారన్నారు.హుజూరాబాద్ ఉప ఎన్నికతోనే కేసీఆర్‌కు హామీలు గుర్తొచ్చాయి. అందుకోసమే కేసీఆర్ తాయిలాలు ప్రకటిస్తున్నారు. నిరుద్యోగభృతిని తక్షణమే అమలు చేయాలి. గత ఏడేళ్లలో ఏనాడూ అంబేద్కర్‌కు కేసీఆర్ దండవేయలేదు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్.. ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి తీసేశారు. దళిత కుటుంబాలకు రూ. 10లక్షలు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాను. రాష్ట్రంలోని అన్ని దళిత కుటుంబాలకు దాన్ని వర్తింపజేయాలి. ఆర్థికంగా వెనుకబడిన వాళ్లను సైతం ఆదుకోవాలి. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. హుజూరాబాద్ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తా. నేను డ్రామాలు ఆడేవాడిని కాదు.. సీరియస్ రాజకీయ నాయకుడిని. డ్రామాలు ఆడుతున్నానంటూ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా. వైద్యుల సూచన మేరకు రెండు మూడు రోజుల తర్వాత పాదయాత్ర పునఃప్రారంభిస్తానని ఈటల చెప్పారు.

# గ్రానైట్ దందాపై ఈడీ కొరడా

మొదటిపేజి తరువాయి

శాఖ, మైనింగ్ శాఖ, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు పలు ఎన్జీవోలు కూడా వందల కోట్ల రాయల్టీని ఎగవేస్తున్నాయని ఫిర్యాదు చేశాయి.ఇటీవల కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కు అక్రమ మైనింగ్ దందా పై రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఫిర్యాదు చేశారు.ఇప్పటికే పలువురు ప్రైవేటు వ్యక్తులు, ఎన్జీవోలు కూడా రాయల్టీఎగవేత, అక్రమ గనుల తవ్వకాలపై ఫిర్యాదు చేసిన విషయాన్ని సంజయ్ అమిత్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఫిర్యాదులపై వెంటనే కేంద్రం విచారణ చేపట్టాలని సంజయ్ కోరారు.వందల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న మైనింగ్ మాఫియాకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండదండలు అందిస్తోందని బండి సంజయ్ వివరించారు. ఈ లూటీని ఆపకపోతే ఈ గ్రానైట్ మాఫియా రాష్ట్ర రాజకీయాల్నే శాసించే స్థాయికి దిగే ప్రమాదం ఉందని అమిత్ షాకు సంజయ్ వివరించినట్లు సమాచారం.ఈ వ్యవహారంపై విచారణ చేసిన కేంద్ర ప్రభుత్వామే అవాక్కయింది. ప్రభుత్వానికి ఎగ్గొడుతున్న వందల కోట్ల రాయల్టీ వ్యవహారంపై 9 కంపెనీలకు నోటీసులు ఇచ్చింది.వే బిల్లులో చూపించిన దానికంటే ఎక్కువ గ్రానైట్ ను విదేశాలకు ఎగుమతి చేయడం, అనుమతి ఉన్నదానికంటే ఎక్కువ గ్రానైట్ ను తవ్వుకోవడంపై కూడా విచారణ జరుగుతున్నట్లు సమాచారం. కేవలం ఈడీ మాత్రమే కాకుండా త్వరలోనే సీబీఐ సైతం రంగంలో దిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# దేశ చరిత్రలో నిలిచిపోయే రోజు

మొదటిపేజి తరువాయి

మందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్టు తెలిపారు. మరోవైపు టోక్యో ఒలింపిక్స్‌లో హాకీ పురుషుల జట్టు కాంస్య పతకం సాధించి 41 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన రోజు కూడా ఇదే కావడాన్ని మోదీ విశేషంగా చెప్పుకొచ్చారు. ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారుల ప్రదర్శనను ఆయన కొనియాడారు. ఒలింపిక్స్ పతకాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా మన దేశానికి సరికొత్త గుర్తింపు లభిస్తోందన్నారు. భారత యువత ముందుకు సాగిపోతోందని, దేశం పురోగతి సాధిస్తోందనడానికి ఇదే నిదర్శనమని మోదీ ఉద్ఘాటించారు.పార్లమెంటులో ప్రతిపక్షాల తీరుపై మోదీ మండి పట్టారు. దేశం సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న సమయంలో, దిల్లీలో కొంతమంది పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారంటూ విమర్శించారు. అయితే వారి స్వార్థపూరిత రాజకీయాలతో దేశ పురోగతిని అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. కొన్నేళ్లుగా ఉత్తర్‌ప్రదేశ్‌ను రాజకీయ కోణంలోనే చూస్తున్నారని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తున్న అంశాన్ని గత పాలకులు విస్మరించారని వెల్లడించారు. అయితే కొన్నేళ్లుగా మాత్రమే రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందని ఉద్ఘాటించారు. వచ్చే దీపావళి వరకు పేదలకు ఉచిత రేషన్ సదుపాయం కొనసాగుతుందని మోదీ తెలిపారు. కొవిడ్ వ్యాక్సినేషన్‌పై వదంతులను విశ్వసించొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యాక్సిన్ తీసుకునేందుకు మరింత మందిని ప్రోత్సహించాలని కోరారు.

# దళితుల మనోభావాలతో కేసిఆర్ చెలగాటం

మొదటిపేజి తరువాయి

దళితులకు ఇస్తున్న రూ. 10లక్షలు కేసీఆర్ జేబులో నుంచి ఇవ్వడం లేదని, ఏడేళ్ల కాలంలో దళితుల్ని అవమానించి ఇప్పుడు రూ. 10లక్షలు ఇస్తే సరిపోతుందా? అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితుల సమస్యలు పరిష్కరించే వరకు ఓట్లు అడిగే అర్హత కేసీఆర్‌కు లేదని విమర్శించారు.

# మాట నిలుపుకున్న సీఎం

మొదటిపేజి తరువాయి

వాసాలమర్రిలోని 76 దళితకుటుంబాలకు రూ. 7.60 కోట్లు విడుదల చేశారు. ఈ మేరకు నిధుల విడుదలకు ఎస్సీ అభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.దళిత బంధు నిధులు విడుదల కావడంతో వాసాలమర్రి దళితులు సంబురాలు చేసుకుంటున్నారు. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై దయ చూపిన కేసీఆర్‌కు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్నారు.

## నిన్న వాసాలమర్రిలో సీఎం వ్యాఖ్యలు

నా నోట్లకెల్లి మాట ఎల్లిన దగ్గరి నుంచి మీరు పది లక్షల శ్రీమంతులైర్రు. రేపు 11 గంటలు కొట్టేకల్లా డబ్బులు వస్తయి. పది లక్షల్లో పది వేలు మాత్రమే రక్షణ నిధికి పోతయి. మిగిలినవి అన్నీ మీవే. కిందికి పోకుండా కాపాడేందుకు నిధి ఉంటది. పక్కగా జరిగేటట్టు కావలి కాసేందుకు కేసీఆర్ ఉంటడు. రాబోయే 15–20 రోజుల్లో భూముల కథ తేల్చేస్తా. నేను ఆరు నెలల తర్వాత వాసాలమర్రికి వచ్చినప్పుడు దళితవాడలోనే అన్నం తింట. ప్రజలు మంచిగా అయితే నాయకునికి అంతకన్న తృప్తి ఏముంటది? పట్టుబడితే, జట్టుకడితే వాసాలమర్రి బంగారు వాసాలమర్రి అయితదో చెప్పినో అది జరిగి తీరాలి. మొత్తం రాష్ట్రంలో మీరే మొదటి బిడ్డలు. దళితబంధు మీ దగ్గర లాంచ్ అయిపోయింది. దళితబంధు హుజూరాబాద్‌లో అయ్యేది లాంఛనమే అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

# మలన్నను విచారించిన పోలీసులు

మొదటిపేజి తరువాయి

చింతపండు నవీన్‌పై ఓ యువతి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన సహోద్యోగి, స్నేహితుడైన చిలక ప్రవీణ్ గత కొంతకాలంగా తీన్మార్ మల్లన్న అవినీతి అక్రమాలను బయటపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అందుకే తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా మల్లన్న వ్యవహరిస్తున్నారని బాధిత యువతి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పీర్జాదిగూడలోని తీన్మార్ మల్లన్న యూట్యూబ్ ఛానల్‌పై పోలీసులు మంగళవారం రాత్రి ఆకస్మికంగా దాడి చేశారు. ఒక్కొక్కరుగా కార్యాలయానికి చేరుకున్న పోలీసులు కార్యాలయ సిబ్బందిని బయటకు వెళ్లకుండా కట్టడి చేశారు. కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. పలు పత్రాలు పరిశీలించి, హార్డ్ డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ



**వరంగల్ జిల్లా ,నేటిధాత్రి:** బల్దియా మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే ఆరూరి 43,44 డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన మేయర్, ఎమ్మెల్యే..విలీన గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు బల్దియా మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే ఆరూరిలు అన్నారు. గురువారం బల్దియా పరిధి 43,44 డివిజన్ ల పరిధిలోని కే. సి.ఆర్.కాలనీ దళిత వాడ,మడికొండ లోని ఇందిరమ్మ కాలనీ రూ. 2.25 కోట్లతో చేపట్టనున్న సి.సి.రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు వారు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లోని అన్ని విలీన గ్రామాల అభివృద్దే ప్రధాన ఎజెండా గా ముందుకెళుతున్నామని, అభివృద్ధి కి ఆమడ దూరం లో ఉన్న విలీన గ్రామాల్లో ఇప్పటి వరకు అనేక నిధులు వెచ్చించడం జరిగిందని, మరిన్ని నిధులు కూడా విడుదల చేసి,అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆశించి రూ. 50 లక్షల కార్పొరేషన్ నిధులు వెచ్చించి కే. సి.ఆర్.కాలనీ లో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించడం జరిగిందని, మడికొండ లో కూడా రూ. కోటి రూపాయల నిధులు వెచ్చించడం జరుగుతుందని, విలీన గ్రామాల అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే గా ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టం అని, పురపాలక శాఖ మాత్యులు కే.టి.ఆర్. సూచించినట్లు విలీన గ్రామాల పురోభివృద్ధి కి పాటుపడుతున్నామని, దళిత వాడల అభివృద్దే ప్రధాన అంశం గా పనిచేస్తున్న ఎమ్మెల్యే కు నగరపాలక సంస్థ తరపున తన వంతు పూర్తి సహకారం ఉంటుందని,దళితుల సమున్నత అభివృద్ధికి చేయాలని సి.ఎం. కే.సి.ఆర్. కోరిన నేపథ్యం లో ఆదిశగా కృషి చేస్తున్నామని, ఇప్పటికే దళిత బంధు పథకాన్ని ప్రకటించి ముఖ్యమంత్రి దళితుల పక్షపాతిగా నిలిచారని మేయర్ కొనియాడారు.వర్ధన్నపేట శాసనసభ్యులు అరూరి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కే.సి.ఆర్,పురపాలక శాఖ మాత్యులు కే.టి.ఆర్.కోరిక మేరకు విలీన గ్రామాల అభివృద్ధి జరగాలని కాంక్షించి,తన నియోజక వర్గం లోని 31 విలీన గ్రామాల అభివృద్ధి కి నిధులు కేటాయించడం జరిగిందని అట్టి పనులకు మేయర్ తో కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందని,గతం లో 42 విలీన గ్రామాలను గ్రేటర్ లో కలపడం జరిగిందని,కానీ అభివృద్ధిని విస్మరించారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన 7 సం. లుగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,విలీన గ్రామాల అభివృద్ధికి భవిష్యత్తు లో మేయర్ సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ఈదురు అరుణ విక్టర్,జలగం అనిత రంజిత్,మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ,ఏ.ఈ.కృష్ణ మూర్తి, డివిజన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో 582 మందికి పాజిటివ్

మొదటిపేజి తరువాయి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 1,07,329 నమూనాలను పరీక్షించగా.. 582 మందికి పాజిటివ్‌గా తేలింది. దీంతో ఇప్పటివరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్య 6,47,811కు చేరింది. తాజాగా కరోనా మహమ్మారికి ముగ్గురు బలయ్యారు.దీంతో మృతుల సంఖ్య 3,817కి పెరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతం 8,744 యాక్టివ్ కేసులు ఉన్నట్లు వైద్యారోగ్యశాఖ బులిటెన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రికవరీ రేటు 98.06 శాతం కాగా.. మరణాల రేటు 0.58 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 83 కేసులు నమోదైనట్లు తెలిపింది.

# షెడ్యూల్ ప్రకటించిన ఈసీ

మొదటిపేజి తరువాయి




**హైదరాబాద్,నేటిధాత్రి: 2022 ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది.**

**ఆగస్టు 9 నుంచి 31 వరకు ముందస్తు కార్యక్రమాలు. ఇంటింటి సర్వే, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ.**

**2021 నవంబర్ 1న ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ.**

**నవంబర్ నెలాఖరు వరకు అభ్యంతరాలు, వినతులకు అవకాశం.**

**డిసెంబరు 20 వరకు అభ్యంతరాలు, వినతుల పరిష్కారం.**

**2022 జనవరి 1 అర్హత తేదీతో ఓటర్ల జాబితా సవరణ.**

**2022 జనవరి 5న ఓటర్ల తుదిజాబితా ప్రచురణ.**

**2022 జనవరి 1 నాటికి 18 ఏళ్లు వచ్చే వారు ఓటు హక్కుకు అర్హులు.**

**WWW.nsvp.in ద్వారా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునే అవకాశం.**

# జయశంకర్ సార్ కలగన్న తెలంగాణే లక్ష్యంగా పనిచేస్తాం : కేసీఆర్

సీఎం తెలిపారు. రాష్ట్రాన్ని సాధించిన ఏడేండ్ల అనతికాలంలోనే సాగునీటి రంగం, వ్యవసాయరంగం, వంటి పలు మౌలిక భౌతిక రంగాలను తీర్చిదిద్దుకుంటూ వస్తున్నామన్నారు.అదే వరుసలో సకల జనుల సమున్నతాభివృద్ధి దిశగా తెలంగాణ ప్రభుత్వం, సామాజిక ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదని సీఎం తెలిపారు. మిషన్ కాకతీయ నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు వరకు, రైతుబంధు నుంచి దళితబంధు వరకు అనేక వినూత్న పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఆర్థిక సామాజిక రంగాల్లో అభివృద్ధిని సాధించి ఆత్మగౌరవంతో దళిత బహుజన సమాజం తలఎత్తుకుని తిరిగే విధంగా, తెలంగాణలో సమ సమాజ స్థాపన దిశగా, బంగారు తెలంగాణ సాధన కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రొ.జయశంకర్ కలలుగన్న తెలంగాణ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని సీఎం కేసీఆర్ తెలిపారు.

# ఆకస్మిక తనకి చేసిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** ధర్మసాగర్ మండలం లోని ముప్పారం గ్రామం లో మెగా పల్లె ప్రగతి వనం ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రగతి వనంలో పూల మొక్కలను నాటాలన్నారు. పిల్లలకు ఉపయోగపడే ఆట వస్తువులు ఏర్పాటు చేయాలన్నారు. పల్లె ప్రకృతి వనం త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు



. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, ధర్మసాగర్ తాసిల్దార్ జావహార్ రెడ్డి ,ఎం పీ ఓ, తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి

# జిల్లాల అనుబంధం

శుక్రవారం 06-08-2021

# జర్నలిస్ట్ రాజేందర్‌ను విడుదల చేయాలి



ంగొండ నేటిధాత్రి:జయ శంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ జర్నలిస్టు రచయిత దామెర రాజేందర్ ను వెంటనే విడుదల చేయాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకులు మారపెల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం రేగొండ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజేందర్ గత రెండు దశాబ్దాలుగా ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలపై స్పందిస్తూ పీడిత ప్రజల పక్షాన నిలిచారని అన్నారు. విద్యార్థి ఉద్యమాల నుంచి యువజన, కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి జర్నలిస్టుగా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సహజ వనరుల పరిరక్షణ వేదిక ఏర్పాటు చేసి సహజవనరుల పరిరక్షణ కోసం ఎంతో చేశారని, సాహిత్య రంగంలో కృషి చేస్తూ ఘంటారావమ్ రూమి సాహిత్య పేజీని నడుపుతున్నారని, బ్యూరోగా ప్రత్యేక కథనాలు అందించారని తెలిపారు. ప్రశ్నించే గొంతుకగా రాజేందర్ నిలబడ్డారని గుర్తు చేశారు. రాజేందర్ ను అరెస్టు చేసి రెండు రోజులు గడిచినప్పటికి అరెస్టు చూపకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. కోర్టులో హాజరుపరచి వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# అనాలోచిత పనులతో ప్రజాధనం వృధా

- ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మట్టి మొరం సిమెంట్ పనులకు ప్రాధాన్యత
- మంజూరులో ఉన్న రోడ్డుకు లక్షల రూపాయల మొరం
- పనులు చేయడానికి డబ్బులే చేసిన పనులు తొలగించడానికి డబ్బులే
- ఎంపీడీవో ఆఫీసులో జెడ్పి చైర్ పర్సన్ నాటిన మొక్కలపై రెండున్నర లక్షల మొరం
- పిఎసిఎస్ భవన నిర్మాణం పేరుతో మొక్కలు తొలగింపు
- ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న అధికార పార్టీ నాయకులు
- అడిగింది ఇస్తే సరే లేదంటే అంతే సంగతులు
- రహదారి వెయ్యడానికి డబ్బులే... వేసింది తొలగించడానికి డబ్బులే



**శాయంపేట,నేటిధాత్రి:** గ్రామాలను అభివృద్ధి పరచడానికి సీఎం కేసీఆర్ సారధ్యంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ కొందరు స్వార్థపూరిత ప్రయోజనాలతో అనాలోచితపనులు చేపట్టడం మండలంలో ప్రజాధనం వృధా అవుతుంది. ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజల ఓట్లతో గెలిచిన పాలకులు ప్రజలకు కల్పించాల్సిన మౌలిక వసతులు, గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సులువుగా అంతుచిక్కని మట్టి మొరం పేరుతో సునాయాసంగా డబ్బులు వచ్చేటువంటి మట్టి మొరం, ఇసుక సిమెంట్ పనులకు ప్రాధాన్యతనిస్తూ గతంలో లక్షల రూపాయల వ్యయంతో చేసిన పనులను అనుచిత ఆలోచనతో ధ్వంసం చేసి చేసిన పనులే తిరిగి చేస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు.

## మంజూరులో ఉన్న రోడ్డుకు లక్షల రూపాయల మొరం

మందారపేట స్టేజి నుండి పత్తిపాక వరకు 2015 సంవత్సరంలో మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి హయాంలో సుమారు 69 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రెన్యువల్ చేపట్టారు. డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరగా గత ఎన్నికల కంటే ముందు శాయంపేట మండల కేంద్రానికి డబల్ రోడ్డు ప్రతిపాదనలు సిద్ధంచేసి మంజూరుకు పంపించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి డబుల్ రోడ్డు నిర్మాణం చేపడతామని గతంలో నుండి స్పష్టంగా తెలియజేస్తున్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ ఉంటే స్థానిక ప్రజా ప్రతినిధులు డబుల్ రోడ్డు మంజూరులో ఉందని తెలిసినా ఈ దారి కూడా లక్షల రూపాయల మొరంను పోయించారు.

## పనులు చేయడానికి డబ్బులే చేసిన పనులు తొలగించడానికి డబ్బులే

ప్రజా సేవ చేస్తామని ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చి ఎన్నికైన పాలకుల



పనితీరు ప్రస్తుతం ఎలా ఉందంటే పనులు చేయడానికి డబ్బులే చేసిన పనులు తొలగించడానికి డబ్బులే. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి శాయంపేట మండల కేంద్రంలో గతంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం శిథిలావస్థకు చేరుకుందని సుమారు లక్షల రూపాయల వ్యయంతో డిస్ మండల్ చేశారు. ఆస్థానంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా భవన శిథిలాలు
కట్ రాళ్లు గ్రామంలోని పాడుపడ్డ బావులను పూడ్చడానికి, ఇతర వ్యక్తులకు విక్రయం, నిర్మాణం పనులకు వినియోగించి రెండు వైపులా సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

## ఎంపీడీవో ఆఫీసులో జెడ్పి చైర్ పర్సన్ నాటిన మొక్కలపై రెండున్నర లక్షల మొరం

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా వరంగల్ రూరల్ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి శాయంపేట ఎంపీడీవో
కార్యాలయం ప్రాంగణంలో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి నాటిన మొక్కలపై మొరం పోయించారు. మండల సురేఖ మహిళా సమైక్య భవనం, ఉపాధి హామీ కార్యాలయానికి వెళ్లడానికి చదునుగా ఉన్న స్థలంలో హరితహారం మొక్కలపై రెండున్నర లక్షల రూపాయల
మొరం పోయించారుఅని ఆరోపణలు ఉన్నాయి.

## పిఎసిఎస్ భవన నిర్మాణం పేరుతో మొక్కలు తొలగింపు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన నిర్మాణానికి శిలాఫలకం వేసి ఆవిష్కరించిన భవన నిర్మాణం పేరుతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుసుమ శరత్, శాయంపేట ఉపసర్పంచ్ దైన్యంపెల్లి సుమన్ రెండు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన రోడ్డును, రోడ్డు పక్కన నాటిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను దగ్గరుండి అధికార పార్టీ నాయకులు తొలగించి ప్రభుత్వ లక్ష్యాన్నినీరుగారుస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

## సామాన్యులకు నోటీసులు ప్రజాప్రతినిధులకు?

శాయంపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఓ మహిళ తన ఇంటి పనులలో భాగంగా సులువుగా ఉంటుందని ఇంటి ముందు ఉన్న మురికి కాల్వను నింపి వినియోగించింది. ఇట్టి విషయంతెలియగానే అధికారులు వెంటనే స్పందిస్తూ సదరు మహిళకు చర్యలు చేపట్టనున్నట్లు నోటీసులు జారీ చేశారు. ప్రజాధనంతో నిర్మాణం చేపట్టిన రోడ్డును ధ్వంసం చేసిన వారికి కూడా నోటీసులు జారీ చేస్తారా? చూసిచూడనట్లు వ్యవహరించడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ, సామాన్య ప్రజలు తప్పు చేస్తే వెంటనే నోటీసులు అందజేసి చర్యలుచేపట్టే అధికారులు, పాలకులు తప్పు చేస్తే ఏమైన ప్రత్యేక చట్టాలు ఉన్నాయ మినహాయింపు ఎందుకు ఇస్తున్నారు అనే ప్రశ్నలు ప్రజల నుండి వస్తున్నాయి. జిల్లా అధికారులు జోక్యం చేసుకుంటారా లేదా మండల అధికారులు ఈ విషయంపై ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## అడిగింది ఇస్తే సరే లేదంటే అంతే సంగతులు

తాము అడిగింది ఇస్తే సరే లేదంటే అంతే సంగతులు వ్యాపారం ఏ విధంగా కొనసాగిస్తారు అనే విధంగా కొందరు ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారని బాధిత వ్యాపారులు తెలుపుతున్నారు. తాము అడిగితే మద్యం, డబ్బు, భూమి ఏదైనా ఇయ్యాల్సిందేఅని, వారి బలహీనతను అడ్డుపెట్టుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతూ నిరాకరిస్తే కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నట్లు బాధితులు తెలుపుతున్నారు. ఇలాంటి వారి కారణంగానే పెట్టుబడిదారులు ముందుకు రాక శాయంపేట మండలం అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శిస్తున్నారు.

# మంత్రి కొప్పుల ఆర్థికసాయం

## మండల నాయకులచే బాధితునికి అందజేత



**వెల్గటూర్,నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బచ్చలి చంద్రయ్యకు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ 10,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సహాయాన్ని మండల టీఆరెస్ నాయకులతో బాధితునికి అందేలా చేశారు. ఆయా అభివృద్ధి పనుల శంఖు స్థాపన కార్యక్రమంలో భాగంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం కొత్తపేట గ్రామానికి పర్యటనకు రాగా బచ్చలి చంద్రయ్య తాను పెరాలసిస్ వ్యాధితో చాలా కాలం నుండి బాధపడుతున్నాని, ఎలాగైనా సాయం అందించి ఆదుకోవాలని మంత్రిని కోరాడు. స్పందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంటనే బచ్చలి చంద్రయ్యకి 10,000 రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. సాయం అందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ కు బాధిత కుటుంబ సభ్యులు, టీఆరెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కునమల్ల లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఏలేటి కృష్ణా రెడ్డి, సింగిల్విండో అధ్యక్షులు గూడ రామ్ రెడ్డి, సర్పంచ్ కొమ్ము రాంబాబు,ఎంపీటీసీ నక్క పూజిత, టీఆరెస్ మండల ప్రధాన కార్యదర్శి సింహాచలం జగన్,శశిధర్ రెడ్డి, మామిడి పెల్లి రామయ్య, గంగారెడ్డి, మహేందర్ రెడ్డి, ఆరెల్లి నర్సయ్య, కుశనపెల్లి రాయమల్లు, మహేందర్ లు పాల్గొన్నారు.

# హక్కులకోసం కార్మికులు పోరాడాలి



సుబేదారి (వరంగల్ అర్బన్ )నేటి ధాత్రి: హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రతినిధి నాగెల్లి దేవయ్య అన్నారు. గురువారం రోజు హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద బి ఎన్ ఆర్ కే ఏస్ 18 వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు .55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూపాయలు 6000 పెన్షన్, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సంఘం నాయకులు పల్లపు అంకమరావు, శీలం ఆనందం, మీదనయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొలి తెలుగు విప్లవ కవి పాల్కురికి సోమన



**పాలకుర్తి:(జనగామ) నేటిధాత్రి:** పాల్కురికి సోమనాథుడు తొలి తెలుగు విప్లవ కవి అని తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ, భక్తి నీ, విప్లవ భావజాలాన్ని చాటిచెప్పిన కవి పాల్కురికి సోమనాథుడు అని కవి, రచయిత వేముల శ్రీ వేమన శ్రీ చరణ్ సాయి దాస్ అన్నారు. గురువారం శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉన్న సోమనాథుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పాల్కురికి సోమన పదాకృత సంకలనము గ్రంథావిష్కరణోత్సవ ఆహ్వాన పత్రం విడుదల చేశారు. అనంతరం సంకలనకర్త వేముల శ్రీ వేమన ను ఆలయ చైర్మన్ వెనక దాసుల రామచంద్రయ్య శాస్రి అభినందించగా కవి,రచయిత రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వేముల శ్రీ వేమన పాల్గొని మాట్లాడారు. పాల్కురికి సోమనాథుడి కవితా విశిష్టతను వివరించారు. సోమనాథుడి పై పలువురు కవులు రాసినటువంటి కవితలను కవితాసంపుటిగా, సంకలనంగా,గ్రంథంగా అచ్చువేయించామని తెలిపారు. ఈ కవితా సంకలన గ్రంథాన్ని ఈనెల 14వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో గ్రంథావిష్కరణ ఉత్సవ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ రాజ్ శాఖామంత్రి మాన్యశ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు,ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొంటారని తెలిపారు. శ్రీ సాయి సరస్వతి విద్యా వికాస్ సిద్దిపేట,సోమనాథ కళాపీఠం పాలకుర్తి, లయన్స్ క్లబ్ పాలకుర్తి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు, సాహితీ,ప్రియులు,కవులు, కళాకారులు, యువతీ,యువకులు అందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, ప్రధాన అర్చకులు దేవగిరి రామన్న,లక్ష్మన్న,అనిల్ శర్మ,ఆలయ సూపరిండెంట్ వెంకటయ్య,రాములు, మెరుగు మధు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రాపాక విజయ్, అధ్యక్షులు బజ్జూరి వేణుగోపాల్, కార్యదర్శి దేవసాని కృపాకర్, సోమ అశోక్ బాబు,గూడూరు లెనిన్, యతిపతి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రజల గుండె గుడిలో కొలువున్న దేవుడు కేసీఆర్



- కళ్యాణలక్ష్మి పథకంతో పేదోళ్ల కళ్లల్లో ఆనందం
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**డెస్క్,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రం లోని పేద ప్రజల కష్టాల ను. .. కన్నీళ్లను తొలగిస్తూ ప్రజల గుండె గుడిలో కొలువున్న దేవుడు సి.ఎం కేసీఆర్ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం 35,36,43 ,45,46 డివిజన్ల కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తిలక్ నగర్ ట్యాంకు వద్ద, ఎస్. ఆర్.ఆర్. గార్డెన్స్‌లో 42,47, 48,49,50 డివిజన్ల లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ఆడపడుచుల పెళ్లిళ్ల పేద కుటుంభాలు భారంగా భావిస్తున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కల్యాణలక్ష్మి షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి ఆడపడుచుల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్నరని అన్నారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా పేద వారికి 1 లక్ష 116ల చెక్కును తెలంగాణ ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కి ప్రజలంతా అండగా నిలువాలన్నారు.రామగుండం కార్పొరేషన్ పరిధిలో 179 కళ్యాణ లక్ష్మి, 11 షాధిముభారక్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, నడిపల్లి అభిషేక్ రావు, డిప్యూటీ డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పోశాల పద్మ స్వామికి సన్మానం



వరంగల్,నేటిధాత్రి: స్వాతంత్ర్య సమర యోధుడు బత్తిని మోగిలయ్య గౌడ్ 75 వర్ధంతి సభ సన్నాహక సమావేశం 41 వ డివిజన్ వరంగల్ కార్పొరేటర్ ఇంటి వద్ద మొగిలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కూనూరు రంజిత్ అధ్యక్షతన జరిగింది. జెండా ఎత్తిన ఆర్యసమాజ్ కార్యకర్తలపై 200 మంది రజాకారులు మారణాయుధాలతో ఖాషిం షరీఫ్ అధ్వర్యంలో చంపడానికి వచ్చిన క్రమంలో 200 వందల మంది రజాకారులతో వీరోచితంగా పోరాడి అమరత్వం చెందిన యోధుడు బత్తిని మోగిలయ్యా గౌడ్ 75 వర్ధంతి ఈ నెల 11 న వరంగల్ లక్ష్మి టాకీస్ దగ్గర గల మోగీలయ్య హాల్ లో ఘనంగా గా నిర్వహించాలని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మోగిలయ్య చరిత్రని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, మోగిలాయ్యా హాల్ వ్యాపార కేంద్రంగా చేశారని, దీనినీ ప్రజలు ఉపయోగించుకునేటట్లుగా ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకోవాలని, మోగిలాయ్య విగ్రహాన్ని ప్రభుత్వము భద్రకాళి టాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కోరారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 41 డివిజన్ కార్పొరేటర్గా గెలిచిన పోశాల పద్మ స్వామి కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, మేడిపల్లి రమేష్, బొనగని యాదగిరి, మంద వెంకన్న, కత్తి కుమారస్వామి, చిర్ర రాజు గౌడ్, తండు నాగయ్య, సొల్తి కిరణ్, స్వప్న, మురళి, శ్రీనివాస్, సాగర్,యుగెందర్,గణేష్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంద్ జీఓ విడుదల పట్ల సంబరాలు



**కమలాపూర్ (వరంగల్ అర్బన్), నేటి ధాత్రి:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం లోని దళితుల ఆర్థిక స్వావలంబన దిశగా దళిత బంద్ పథకం జీఓ విడుదల చేయడం పట్ల మండల తెరాస అధ్వర్యంలో కమలా పూర్ బస్ స్టాండ్ వద్ద సంబరాలు చేసుకు న్నారు.గురువారం జీఓ విడుదల చేయ డమే కాక ముఖ్యమంత్రి దత్తత గ్రామము వాసాలమర్రి గ్రామములోని 76 దళిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయడం పట్ల మండలములోని దళిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం జరిపారు.భారీగా బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు,దళిత కుటుంబాల సభ్యులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన దళిత కుటుంబాలకు ముఖ్యమంత్రి పెద్ద దిక్కుగా మారాడని కొనియాడారు. ఈ పథకం అమలు తో అన్ని కుటుంబాలు ఆర్థికంగా ఉన్నతంగా ఎదుగుతాయి అని,దళిత జాతి యావత్తు కెసిఆర్ కు రుణపడి వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తెరాస ప్రజాప్రతినిధులు, నాయకులు,దళిత కుటుంబాలు పాల్గొన్నాయి.

## ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా రమేష్,హరికృష్ణ



**దుగ్గొండి,నేటిధాత్రి:** మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా దోర్నాల రమేష్,ప్రధాన కార్యదర్శి గా రౌతు హరికృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.గురువారం దుగ్గొండి మండలంలోని గిర్నిబావి గ్రామంలో విలేకరులు ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక కోసం సమావేశం నిర్వహించారు.రావుల నరేందర్ అధ్యక్షతన జరిగిన ఎన్నికల కమిటీలో మండల అధ్యక్షులుగా దోర్నాల రమేష్ ( నవ తెలంగాణ) ,ప్రధాన కార్యదర్శి గా రౌతు హరికృష్ణ ( ఘంటారావమ్) , ఉపాధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్( నేటిధాత్రి ),కోశాధికారి తోకలా శ్రీనివాస్ రెడ్డి ( ఆంధ్ర ప్రభ), కార్యదర్శి గట్టికొప్పుల విజేందర్ (ప్రజపక్షం),. ముఖ్య సలహాదారులు రావుల నరేందర్ ( జనంసాక్షి),కమిటీ సభ్యులుగా పరుపాటి రఘోత్తం రెడ్డి ( సూర్య), గాధం రవి(ప్రజావాణి) , పొగాకు సాతేజ్ తేజగౌడ్ ( ప్రభ) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వధూవరులను ఆశీర్వదించిన కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్



**కాటారం(జయశంకర్ భూపాలపల్లి జిల్లా),నేటిధాత్రి:** మండలం గారేపల్లి పట్టణంలో గల (ఫంక్షన్ హాల్) ఎల్ జి గార్డెన్స్ లో గురువారం మల్హర్ మండల్ కో-ఆప్షన్ సభ్యుడు అయుబ్ ఖాన్ కుమార్తె వివాహానికి హాజరైన మండల కో ఆప్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ రాజ్ మొహమ్మద్ తో కలిసి కాటారం మండల కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ కరీం, మహాదేవపూర్, మహాముత్తారం మండల కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ మసూద్, మొహమ్మద్ నజీర్ ఖాన్ పాల్గొన్నారు.

## తూర్పు శాసనసభ్యులు జన్మదిన సందర్భంగా నిత్యఅవసర సరుకులు పంపిణీ



వరంగల్, నేటిధాత్రి: వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ జన్మదినం సందర్భంగా గా తిలక్ రోడ్ లో 21వ డివిజన్ కార్పోరేటర్ ఎండి ఫుర్కాన్ బర్త్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డివిజన్లోని పారిశుధ్య కార్మికులందరికీ బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నరేందర్ సహకారంతో డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్ ప్రజలందరూ సహకరించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకుల వేతనాలు పెంచాలి



**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలోని పదకొండు విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న ఒప్పంద అధ్యాపకుల అసోసియేషన్ "తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్" అధ్యక్షుడు రామేశ్వర్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ రావును హైదరాబాద్లోని ఆయన నివాసంలో గురువారం కలశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు ఒప్పంద అధ్యాపకులు, పార్టైం అధ్యాపకులతో మినిస్టర్ క్వార్టర్స్లో తెలంగాణ స్టేట్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్యా పాప రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి అధ్యాపకుల సమస్యలు తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయం ఒప్పంద అధ్యాపకులకు పెరిగిన వేతనాలను వెంటనే అందించాలని, ప్రతి సంవత్సరము 3 పర్సెంటేజ్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, నెట్/సెట్ కంప్లీట్ అయిన వారికి ఐదు వేల రూపాయలు ప్రతి నెల ఇవ్వాలని ఒప్పంద అధ్యాపకులు డిమాండ్ చేశారు. వినోద్ కుమార్ రావు మాట్లాడుతు త్వరలో ఒక కమిటీ వేసి పాలిటెక్నిక్, జేఎల్, డీఎల్స్ కు పెంచినట్లు, మీకు కూడా పెంచుతామని, అదేవిధంగా త్వరలో రిక్రూట్మెంట్ కూడా చేయబోతున్నట్లు దాదాపు 1200 పోస్ట్స్ నింపుతామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని వర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు సమస్యలపై ఒక కమిటీ వేసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టి అక్టా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార లోడ్ అధ్యాపకులు డాక్టర్ టి నాగయ్య, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ బి సతీశ్, డాక్టర్ రాజేశ్, డాక్టర్ చంద్ర షేకర్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ ఆనంద్, డాక్టర్ నారాయణ గుప్తా, డాక్టర్ రవి, డాక్ట రక్షిత, పార్ట్ టైం అధ్యాపకులు రాజు, డాక్టర్ మహేష్, సోల్తి కిరణ్ వివిధ విశ్వవిద్యాలయం పార్ట్ టైం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలతో ప్రజలనుమభ్య పెడుతున్న గండ్ర సత్యనారాయణ



రేగొండ నేటిధాత్రి:జయ శంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లో కాంగ్రెస్ పార్టీ లోకి జాయిన్ కాకముందే, చేరక ముందే చేరినట్టు భూపాలపల్లి జిల్లా ప్రజలను ముఖ్యంగా రేగొండ ప్రజలను అబద్ధాలతో ,మాయ మాటలతో మభ్యపెడుతున్నారని రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కనకం రమేష్ ఆరోపించారు. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో ఏర్పాటు చేసుకున్న కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో జరిగిన ఎమ్మెల్సీ, నగర పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొండా దంపతులకు ఇన్చార్జి బాధ్యతలను అప్పగించారని, దీంతో పార్టీ అభ్యర్థుల గెలుపునకు అహర్నిశలు కృషి చేశారని, అభ్యర్థులను ఆర్థికంగా ఆదుకున్నారని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకున్నారని, అప్పటి నుంచి నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన వెన్నంటి ఉండే కొండా దంపతులకే భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ అభ్యర్థిత్వం ఖరారు కానుందని వారు తెలిపారు. అయితే భూపాలపల్లి అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ కి చెందిన గండ్ర సత్యనారాయణ క ఏ ఐ ఎఫ్ బి పార్టీ సమావేశాలు పెడుతూ కాంగ్రెస్ పార్టీ మీటింగ్ అని నమ్మబలుకుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు .ఎ. ఐ.ఎఫ్.బి సమావేశాలకు కాంగ్రెస్ నాయకులను ఆహ్వానించడం తన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు.ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారని త్వరలోనే తగిన బుద్ధి చెప్తారని,మూడు సార్లు ఓడిపోయిన ఇంకా బుద్ధి మరలేదని ఇంకా ప్రజలను అబద్దలతో మాయ మాటలతో పక్క దోవ పట్టిస్తున్నారని ,అయిన నీ మాటలను ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కోనారావు పేట మాజీ సర్పంచి లింగాల సుధాకర్, కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జవ్వాజి వీరస్వామి, ముత్యం సతీష్, రోడ్డ భద్రయ్య ,అప్పని రాజు , అనిల్,రాంఫీజ్, లింగాల రాజు, భోగి రమేష్, తాడికొండ నాగరాజ్,తిప్పారపు రామారావు తదితరులు పాల్గొన్నారు

## గంగారంలో ఉచిత వైద్య శిబిరం



**కాటారం,నేటిధాత్రి:** మండలంలోని గంగారం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల వైద్యాధికారి పూనేం రామారావు గురువారం తెలిపారు. సీజనల్ వ్యాధులపై అవగాహన, కరోనా పరీక్షల క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో మొత్తం 76 మంది రోగులను పరీక్షించి, మందులు అందించారు. ఇందులో 20 మంది జ్వరం, ఇతర లక్షణాలు ఉండగా మలేరియా నిర్ధారణ సంబంధ రక్త పూతలు సేకరించామన్నారు. 12మందికి కరోనా ర్యాపిడ్ యాంటిజెన్ టెస్టులు చేశామన్నారు. అలాగే కరోనా లక్షణాలు ఉన్న పలువురికి హెూం ఐసోలేషన్ మెడిసిన్స్ కిట్స్ అందచేసి, కరోనాపై అవగాహన కల్పించి నియమ, నిభందనలు పాటించాలని కోరారు. అలాగే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, ఇతర వ్యాధు ల గురించి,తీసుకోవాల్సిన చర్యల గురించి, అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పూనెం రామారావు,సూపర్వైజర్ సాంబయ్య,ఎన్ఎం మనోరమ,హెల్త్ అసిస్టెంట్ రాజు,మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన ఎడిషన్ జక్ జ్యువెల్స్ ఎక్స్‌పో




**డెస్క్,నేటిధాత్రి:** భారతదేశపు ప్రత్యేకమైన B2C ఆభరణాల ప్రదర్శన. భారతదేశపు ప్రత్యేకమ్మైన బీ2సీ ఎగ్జిబిషన్, జక్ జ్యువెల్స్ ఎక్స్‌పో మరోమారు , భారతదేశపు నలుమూలల నుంచి వచ్చిన ఆభరణాల వర్తకులను ఏకతాటిపైకి తీసుకువస్తూ హైదరాబాద్‌కు చేరుకుంది.తేదీ : 07 ఆగస్టు నుంచి 09 ఆగస్టు 2021 వరకూ ప్రాంగణం : తాజ్ కృష్ణా, గ్రాండ్ బాల్‌రూమ్, హైదరాబాద్ సమయం : ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకూ సంప్రదింపు వివరాలు: 9884036635Register now for free entry to the expo here: https://bit.ly/zjehaug21 దయచేసి గమనించండి...ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా కోవిడ్ మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉంటుంది.

## రాష్ట్రమంతా దళితబంధు అమలు చేయాలి



**కాటారం,నేటిధాత్రి:** దళితబంధు ప్రథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే తొలి ముఖ్యమంత్రి దళితుడు అన్న సీఎం కేసీఆర్ మాట మార్చాడన్నారు. దళితులకు మూడెకరాల భూమి, ఆదివాసులకు పోడుభూముల హక్కు పత్రాలు ఇస్తానని హామీ ఇచ్చి తుంగలో తొక్కాడని దుయ్యబట్టారు. హుజురాబాద్ ఎన్నికల కోసం సీఎం కేసీఆర్ దళితబంధుతో 10లక్షలు ఇస్తానని మరోసారి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. అలాగే కరోనా కష్ట కాలంలో ప్రాణాలకు తెగించి వార్తల సేకరణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 10లక్షల ఏక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడిమేత సమ్మయ్య, మాల మహానాడు యువజన రాష్ట్ర కార్యదర్శి పీక కిరణ్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొషం, సమత సైనికదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్రి శివరాజ్, బీసీ సంఘం నాయకుడు అంగడి గణేష్ పాల్గొన్నారు.

## పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి

### పోడు రైతులపై పోలీసు, ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి

- నోరులేని ప్రజలమీద దాడిని ఖండిస్తూ ఉన్నాం
- పోడు రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి
- మనోధైర్యం కల్పించడం కోసమే పోడు యాత్ర.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి




**భూపాలపల్లి,నేటిధాత్రి:** గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కొమురయ్య భవనంలో సిపిఐ పోడు యాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాకు చేరుకొని ముందుగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏడున్నర సంవత్సరాలు దాటిన అడవిని నమ్ముకుని పోడు వ్యవసాయంపై ఆధారపడ్డ ఆదివాసి గిరిజన రైతుల బతుకులు ఇంకా ఆటవిక సమాజం లోనే ఉన్నారని అన్నారు. 2005లో అప్పటి యుపిఎ ప్రభుత్వం సిపిఐ, సిపిఎం పార్టీల కోరిక మేరకు కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ లో పెట్టారని అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలని 2006 లోనే చట్టం వచ్చిందన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో ఎనిమిది లక్షల మంది రైతులు ఉన్నారని మూడు లక్షల అరవై ఎనిమిది వేల మందికి హక్కు పత్రాలు ఇచ్చారని అన్నారు. అప్పటినుండి పోడు చేసుకుంటున్న గిరిజనులకు తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పోడు భూములకు పట్టాలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. అలాగే ప్రభుత్వం రెండోసారి గెలవగానే తప్పకుండా రైతులకు ఇస్తానని చెప్పి గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ హరితహారం పేరుతో పోడు చేసుకుంటున్న రైతుల పై అటవీ శాఖ పోలీసు అధికారులు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఏ ఒక్క దాన్ని నెరవేర్చలేదని ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. పేదవాడి పై దాడులు చేసే అనాగరిక ప్రపంచంలో మనం ఉన్నామా అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి పేదలపై దాడులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చి వారికి రైతు బంధు ,రైతు బీమా, బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని కోరారు. వ్యవసాయ శాఖ గిరిజన శాఖ సమన్వయంతో పోడు భూముల రైతు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రైతులపై ఫారెస్టు అధికారులు పోలీస్ అధికారులు దాడులను వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి అనేకమైన రైతు సమస్యలు పరిష్కారం కోసమే కొమరం భీమ్ జిల్లా జోడేఘాట్ నుండి భద్రాచలం వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోడు యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు మనోధైర్యం కల్పించడం కోసమే ఈ యాత్ర నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 24 జిల్లాలో గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటున్నారని ఈ సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు . నోరులేని పేద గిరిజనులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని పోడు పై ఆధారపడి జీవిస్తున్న రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే అంతవరకు సిపిఐ పార్టీ రైతులకు అండగా ఉంటుందని అన్నారు. దళితులకు 3 ఎకరాల భూమి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని కెసిఆర్ మోసం చేశాడని అలాగే దళితుల మీద ప్రేమ ఉన్నది అని దళిత బంధు ఇస్తానని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు .నిజంగా దళితులపై ప్రేమ ఉంటే నేరుగా దళితులు అందరికీ దళిత బందు వర్తింప చేయాలని ఆయన కోరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు పెద్ద పీట వేస్తూ ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని ప్రైవేటు పరం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తుంది అని అన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి నిత్యావసర సరుకుల పై ఆ ప్రభావం పడుతుందని నిత్యావసరాల ధరలను పెంచడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. అనంతరం భూపాలపల్లి మండల సుబ్బక్క పల్లి గ్రామంలోపోడు రైతుల వ్యవసాయ భూములను పరిశీలించి వారితో నేరుగా మాట్లాడారు. వారి వద్దనుండి భూములకు సంబంధించిన వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి తో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల మల్లేష్, రాష్ట్ర అధ్యక్షులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కలకొండ కాంతాయ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిజన సమాఖ్య రమావత్ అంజయ నాయక్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విజయ్ చందర్ రెడ్డి ,ఎన్ ఐ ఎఫ్ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఏన్ జ్యోతి ,సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, సిపిఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి, ఎన్ ఐ ఎఫ్ డబ్ల్యు నాయకురాళు కొరిమి సుగుణ, సుజాత , సిపిఐ మండల కార్యదర్శి కుడుదుల వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సోతుకు ప్రవీణ్, ఏఐవైఎఫ్ నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ అవినీతి భాగోతం

- పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల్లో రైతుల డబ్బులు స్వాహా
- రైతులు తిరగబడడంతో డబ్బు అప్పగింత
- పిఎసిఎస్ నిర్వాహకుల నుండి ఏడు లక్షల 89 వేల రికవరీ
- నాలుగు లక్షలు అప్ప జేప్పి రెండు లక్షలు చైర్మెన్ ఇస్తాడన్న డైరెక్టర్
- ప్రతి కేంద్రంలో 20 లక్షల పై అవినీతికి పాల్పడ్డారంటూ ఉన్న రైతులు



శాయంపేట,నేటిధాత్రి: శాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలులో రైతులను మోసం చేస్తూ అంతులేని అవినీతికి పాల్పడ్డారని గత కొన్ని రోజులుగా రైతులు ఆందోళన చేపట్టగా అవినీతికి పాల్పడ్డ డబ్బులో నాలుగు లక్షలు అప్ప జేప్పి రెండు లక్షలు చైర్మెన్ ఇస్తాడన్న డైరెక్టర్. రైతులకు అండగా నిలవడానికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని నిర్వాహకులు గతంలో ఎన్నడూ లేనివిధంగా అవినీతి అక్రమాలు తెర లేపడం వరంగల్ రూరల్ జిల్లా శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో 20 లక్షల రూపాయల వరకు అక్రమాలు చోటుచేసుకున్నాయని రైతులు తెలుపుతుండగా. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టకుండా, పాలకులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఏడు లక్షల 89 వేల 827 రూపాయలు రికవరీ చేయాలని నిర్ధారించారు. ఇందుకుగాను ప్రగతి సింగారం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ గా వ్యవహరించిన డైరెక్టర్ జైపాల్ నాలుగు లక్షల రూపాయలు అప్ప జేప్పి, రెండు లక్షలు చైర్మెన్ కుసుమ శరత్ ఇస్తాడు అని తెలుపుతూ, మరో ఇద్దరు రైతులు చిలుకల రాజన్నకు రావాల్సిన లక్ష రూపాయలు, మాదారపూర్ సంతోష్ రావలసిన 23411 రూపాయలు డిఎం సివిల్ సప్లై నుండి రాలేదని, అవి కూడా రాగానే అందజేస్తామని అంగీకారానికి వచ్చారు. దీంతో తెలుస్తుంది రైతులు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఏ స్థాయిలో అవినీతి చోటుచేసుకుందని. రైతులు 20 లక్షల పై అవినీతికి పాల్పడ్డారంటూ తెలుపుతున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్



**కాటారం,(జయశంకర్ భూపాలపల్లి జిల్లా ),నేటిధాత్రి:** మండలం గారేపల్లి పట్టణంలో గల (ఫంక్షన్ హాల్) ఎల్ జి గార్డెన్స్ లో గురువారం మల్హర్ మండల్ కో-ఆప్షన్ సభ్యుడు అయుబ్ ఖాన్ కుమార్తె వివాహానికి హాజరైన మండల కో ఆప్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ రాజ్ మొహమ్మద్ తో కలిసి కాటారం మండల కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ కరీం, మహాదేవపూర్, మహాముత్తారం మండల కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ మసూద్, మొహమ్మద్ నజీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా పాల కంటే తల్లి పాలు మేలు



డెస్క్,నేటిధాత్రి: డబ్బా పాల కంటే తల్లి పాలు మేలఅని తల్లిపాల వారోత్సవా లు కార్యక్రమంపెద్దకొడేపాక గ్రామంలో అంగన్వాడి టీచర్ అమ్మ కల్పనదేవి నిర్వహించారు. పుట్టిన బిడ్డలకు డబ్బా పాల కంటే తల్లిపాలు శ్రేయస్కరమని తల్లిపాలలో నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. బిడ్డకు తల్లి పాలు పట్టించడం వలన తల్లికి కూడా అధిక రక్తపోటు దీర్ఘ కాలిక జబ్బుల నుండి రక్షణ కలుగుతుంది, కరోనా సోకిన తల్లి సైతం తన బిడ్డకు తల్లి పాలు పట్టించాలి అన్నారు. తల్లిపాలే బిడ్డకు తొలిటీక తల్లి పాలలో చాలా శక్తివంతమైన యాంటీ బాడీస్ ఉంటాయిఅని, బిడ్డలోని రోగనిరోధక శక్తిని పెంచుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలోగర్భిణులు బాలింతలు చిన్నారులు అంగన్వాడీ టీచర్లు అరుణ, విజయ కుమారి, సృజన, ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ప్రతి విభాగంలో లైబ్రరీ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలి

**సుబేదారి, (హన్మకొండ ),నేటిధాత్రి:** సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను హైదరాబాద్కు చెందిన"ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఆర్గనైజేషన్"(ఐ ఎస్ ఓ) కమిటీ గురువారం కళాశాలను సందర్శించింది. కమిటీ సభ్యులు శివయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత కళాశాలలోని పరీక్షల విభాగం, భౌతిక శాస్త్ర విభాగం, వృక్ష శాస్త్ర విభాగం, రసాయన శాస్త్ర విభాగం, జంతు శాస్త్ర విభాగం, సామాజిక శాస్త్రాల విభాగం, మైక్రో బయాలజీ, తెలుగు, హిందీ ఆంగ్ల విభాగాలను, కళాశాల లైబ్రరీ సందర్శించింది. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ చాంబర్లో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ ఆచార్య టి . మనోహర్ మాట్లాడుతూ ఆర్ట్స్ , సోషల్ సైన్స్, సైన్స్, కామర్స్ విభాగాలలో బోధన, పరిశోధన, ప్రతి విభాగంలో అధ్యాపకుల పరిశోధన విధానాలు, బోధన విధానం, విద్యార్థుల హాజరు , విభాగాల అభివృద్ధికి తదితర అంశాలను విభాగాల వారీగా పరిశీలిస్తున్నట్లు కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు తమ పరిశోధనను, ఆధునిక విద్యా బోధనను ఎప్పటికప్పుడు పెంపొందించుకునే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు బోధన తో పాటు ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్, క్రీడలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల పట్ల, సామాజిక అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శివయ్య మాట్లాడుతూ కళాశాలలో అన్ని విభాగాలలో బోధన పరిశోధన, మౌలిక వసతులు విధానం చాలా బాగా ఉందని ప్రతి విభాగంలో లైబ్రరీ ఏర్పాటు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కళాశాలలో పచ్చని వాతావరణం ఉందని. లైబ్రరీలో మరిన్ని ఆధునికమైన పుస్తకాలు, జర్నల్స్ ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని, పరీక్షల విభాగమును చాలా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు శివయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య, డాక్టర్ పని, డాక్టర్ గిరి ప్రసాద్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ కళాశాల పౌరసంబంధాల అధికారి డాక్టర్. ఆర్. ఆదిరెడ్డి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కి

# జన్మధిన శుభాకాంక్షల వెల్లువ

- వరంగల్ తూర్పులో ఘనంగా ఎమ్మెల్యే జన్మధిన వేడుకలు..
- జన్మధిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రులు..

**వరంగల్,నేటిధాత్రి:** వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పుట్టిన రోజు సందర్బంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి..ముఖ్యమంత్రి కేసీఆర్ లెటర్ ద్వారా తన జన్మధిన శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వాదాలు అందజేసారు..మంత్రి కేటీఆర్,మంత్రి హరీశ్ రావు ఫోన్ ద్వారా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి వారి ఆశీర్వాదాలు అందజేసారు..ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లెటర్ ద్వారా తమ శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వాదాలు అందజేసారు..ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపి మొక్కను నాటవలసిందిగా సూచించారు..జిల్లా మంత్రి,పంచాయతి రాజ్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శివనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో అతనికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వధాలు అందజేసారు...

### నియోజకవర్గంలో పండుగలా వేడుకలు..

వరంగల్ నగరం,వరంగల్ తూర్పు నీయోజకవర్గంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జన్మధిన వేడుకలు పండుగలా జరిగాయి..కార్పొరేటర్లు,పోలీస్ అధికారులు,ఇతర అదికారులజ,ముఖ్య నాయకులు,క్యాడర్,మహిళలు పెద్ద ఎత్తున





హాజరై ఎమ్మెల్యేకు తమ శుభాకాంక్షలు తెలిపారు..పలువురు ఎమ్మెల్యే పై అభిమానంతో పాటలను రూపొందించారు..ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలుచోట్ల మొక్కలు నాటారు,సేవా కార్యక్రమాలు నిర్వహించారు..తన జన్మధినం సందర్భంగా బట్టల బజార్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో,భద్రకాళీ అమ్మవారి ఆలయంలో వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరయ్యారు..

### ప్రతీ ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు

నా జన్మధినం సందర్బంగా గౌ.ముఖ్యమంత్రి కేసీఆర్ తమ ఆశీర్వాదాలు అందజేయడం అదృష్టంగా బావిస్తున్నా..నా దైవసమానులు కేసీఆర్ నన్ను ఆశీర్వదించడం తనకెంత సంతోషాన్ని కలిగించిందన్నారు..ఫోన్ ద్వారా మంత్రి కేటీఆర్ ,మంత్రి హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపి నన్ను ఆశీర్వదించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు..లెటర్ ద్వారా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ,ట్విట్టర్ ద్వారా ఎంపి జోగినపల్లి సంతోష్ కుమార్ తనకు శుభాకాంక్షలు తెలపడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు..వారు నాపై చూపే ప్రేమ,ఆప్యాయత నాకు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను..నాకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చే ప్రజాసేవలో నన్ను బాగస్వామ్యం చేసి మీకు సదా రుణపడి ఉంటానన్నారు..మీరిచ్చిన స్పూర్తితో పనిచేస్తానన్నారు..శుభాకాంక్షలు తెలిపిన కార్పోరేటర్లు,ముఖ్య నాయకులు,అన్ని వర్గాల ప్రజలు,అన్ని విబాగాలు,అనుబంధ విబాగాలు,యువజన సంఘాలు,ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.నా ఊపిరిరున్నంత వరకు పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని,నియోజకవర్గ అభివృద్దికి,పార్టీ అభివృద్దికి నిత్యం కృషి చేస్తానని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

**వరంగల్ ,నేటిధాత్రి:** పోలీస్ కమిషనరేట్ పరిధిలో ద్విచక్రవాహనాల చోరీలకు పాల్పడుతున్న దొంగను మట్వాడా పోలీసులు గురువారం అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి సుమారు 6లక్షల విలువ గల 9 ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి వివరాలను వెల్లడిస్తూ హసన్‌పర్తి మండలం, పెగడపల్లి గ్రామానికి చెందిన దామెర రాజ్ కోటి పెయింటర్‌గా రోజువారి కూలీ పనిచేస్తూ వచ్చే ఆదాయంలో నిందితుడు మద్యానికి బానిసగా మారడంతో, సంపాదించిన డబ్బు మద్యాం సేవించేందుకు సరిపోకపోవడంతో నిందితుడు ద్విచక్ర వాహనాలను చోరీ చేసి దొంగిలించిన వాహనాన్ని అమ్మగా వచ్చిన డబ్బుతో మద్యం సేవించాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం నిందితుడు రద్దీగా వుందే హస్పటలను ఎంచుకొని ఆరోగ్య సమస్యలు లేదా చికిత్స కోసం హస్పటలకు ద్విచక్రవాహనాలపై వచ్చే వ్యక్తులను గుర్తించి వాహనదారులు హస్పటల్ లో ప్రవేశించినట్లుగా గుర్తించి అనంతరం నిందితుడు ఆవకాశం చూసుకోని ద్విచక్రవాహనాన్ని చోరీ చేసేవాడు. ఇదే రీతిలో నిందితుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 9 చోరీలకు పాల్పడగా ఇందులో హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు. ఇంతేజా గంజ్ మరియు మట్వాడా పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చోప్పున, కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకచోరికి పాల్పడగా నిందితుడు మరో ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని ప్రాంతంలో చోరీ చేసాడు.నగరంలో హస్పటల్స్ పరిసరాల్లో ద్విచక్రవాహనాలు చోరీలకు గురౌవుతున్నట్లుగా గుర్తించిన పోలీసులు సెంట్రల్ బోన్ డిసిపి పుష్పా అదేశాల మేరకు మాట్వాడా ఇనస్పెక్టర్ గణేష్ దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఈ విచారణలో భాగంగా సిసి దృష్యాల ఆధారంగా నిందితుడుని గుర్తించడం జరిగింది. నిందితుడి కదలికలపై నిఘా పెట్టిన మట్వాడా పోలీసులు ఈ రోజు ఉదయం ఎం.జి.యం జంక్షన్లో మట్వాడా ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో కల్సి వాహనతనీఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న నిందితుడిని పోలీసులు అనుమానంతో అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు పాల్పడిన ద్విచక్ర వాహనాల చోరీలను పోలీసు ఎదుట అంగీకరించాడు.నిందితుడుని సకాలం అరెస్టు చేసి ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి పుష్పా, హన్మకొండ ఎసిపి జితేందర్‌రెడ్డి, మాట్వాడా, కెయూసి ఇన్ స్పెక్టర్లు గణేష్, జనార్ధన్‌రెడ్డి, కానిస్టేబుళ్ళు తిరుపతి, అశోక్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.





# పన్నుల వసులులో వేగం పెంచండి

**వరంగల్,నేటిధాత్రి:** పన్నుల వసూలులో మరింత వేగం పెంచి వంద శాతం లక్ష్యాన్ని సాధించుటకు రెవిన్యూ అధికారులు అంకితభావంతో కృషి చేయాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. గురువారం మేయర్ ఛాంబర్ లో అధికారులతో పన్నుల వసూలు ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పన్నుల వసూలు లక్ష్యం రూ 72.94 కోట్లు కాగా ఇప్పటివరకు 19.52 కోట్లు సాధించారని, మిగిలిన రూ 53.24 కోట్ల లక్ష్యాన్ని నేటి నుండే ప్రణాళిక ప్రకారం రోజు వారీగా రెవిన్యూ సిబ్బందికి లక్ష్యం విధించి, సాధించాలని సూచించారు. బల్దియా పరిధిలోని దాదాపుగా అన్ని ప్రాంతాలలో రోడ్లు, మురుగుకాలువలు నిర్మించి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. రూ 10 కోట్ల బకాయిలు వసూలుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నగరంలోని మునిసిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ లలో ఉన్న అద్దెదారులు మొండి బకాయిల చెల్లించాలని నోటీస్ లు జారీ చేశామని, వెంటనే చెల్లించాలని లేనిచో డిఫాల్టర్ లపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మునిసిపల్ కమర్షియల్



- పన్నుల వసూలు ప్రగతిని అధికారులతో సమీక్షించిన మేయర్.
- మొండి బకాయిదారులపై ప్రత్యేక దృష్టి సారించండి
- నగర మేయర్ గుండు సుధారాణి

కాంప్లెక్స్ ల కట్టడాలు పాతవైనందున ఇంజనీరింగ్ అధికారులు వాటి ఫిట్నెస్ పరిశీలించి, అనువుగా లేకుంటే వాటిని తొలగించి నూతన కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.కొత్త భవనాల నిర్మాణ అనుమతులు త్వరితగతిన, సునాయాసంగా మంజూరు చేయాలనే ఉద్దేశ్యం తో రాష్ట్ర ప్రభుత్వం టి ఎస్ పి బి పాస్ విధానాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. నూతన పురపాలక చట్టం ప్రకారం స్వీయ ఆస్తిపన్ను ధ్రువీకరణ తప్పనిసరని అన్నారు. ఆస్తిపన్ను మదింపు చేసే ముందు ప్రజలు ప్లింత్ ఏరియా వివరాలు సక్రమంగా సమర్పించేలా నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని, మీ- సేవ , ఈ - సేవ కేంద్రాలలో , సర్కిల్ , రెవెన్యూ వార్డు ఆఫీస్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని చెప్పారు.ఈ సమీక్షలో అదనపు కమిషనర్ నాగేశ్వర్, బల్దియా పన్నుల అధికారి శాంతికుమార్, ఉప కమిషనర్లు జోనా, ఆర్ ఓ లు సుదర్శన్, యూసుఫొద్దిన్, శ్రీనివాస్, షజాది బేగం,ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు...

# ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరికి తీవ్ర గాయాలు

**వీణవంక,నేటిధాత్రి:** వీణవంక నర్సింలు గ్రామాల మధ్యలో ఇసుక ట్రాక్టర్ రెండు బైకులను ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి ఇసుక ట్రాక్టర్ వీణవంక నుంచి నర్సింగాపూర్ వైపు అతివేగంగా వెళ్తూ రెండు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టి ట్రాక్టర్ ట్రైలర్ బోల్తా పడింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహన దారులు నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పత్తి.వెంకట్ రెడ్డి65,రాంపల్లి.రామ్ 25 తీవ్ర గాయాలకు గురయ్యారు.చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించడం జరిగింది



# కార్పొరేటర్లకు వినతిపత్రాల సమర్పణ

**కాజీపేట,నేటిధాత్రి:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కోరుతూ కాజీపేట మండల పరిధిలోని పలువురు కార్పొరేటర్లకు గురువారం సీఐటీయూ నాయకులు వేల్పుల సారంగపాణి ఆధ్వర్యంలో వినతిపత్రాలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక, రైతు, విద్యుత్ వ్యతిరేక బిల్లులను రద్దుచేయాలని, పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని నిరసిస్తూ దేశ వ్యాప్తంగా సిఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆగస్టు 9 న సేవ్ ఇండియన్ డేకు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమానికి పూర్తి మద్దతును తెలపాలని కోరుతూ సిఐటీయూ, వరంగల్ అర్బన్ జిల్లా కమిటీ నాయకులు కార్పొరేటర్లు ఆవాల రాధిక రెడ్డి, ఎలకంటి రాములు, మునిగాల సరోజన, సంకు నర్సింగరావులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలోసిఐటీయూ జిల్లా నాయకులు గడ్డం అశోక్, యం.చుక్కయ్య, దొంగల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ అభివృద్ధికి

# అందరూ సహకరించాలి

**కార్పొరేటర్ మునిగాల సరోజన**



**కాజీపేట,నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46వ డివిజన్ అభివృద్ధికి పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని కార్పొరేటర్ మునిగాల సరోజన కోరారు.డివిజన్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించే సిసి రోడ్డు పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను గురువారం తొలగించి సిసి రోడ్డుకు అనుకూలంగా విద్యుత్ స్తంభాలను తిరిగి నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాంపూర్ గ్రామం నగరంలో విలీనమైనందున అందుకు అనుగుణంగా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. గ్రామంలో అభివృద్ధి జరిగితే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి జరిగే అవకాశాలు పెరుగుతాయని, గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**కాజీపేట,నేటిధాత్రి:** తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని సోమిడి లో అంగన్వాడి టీచర్లు తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ హాజరై మాట్లాడుతూ డబ్బా పాలు వద్దు తల్లి పాలే ముద్దు అని అన్నారు. బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రు పాలను తగ్గించడం వలన పుట్టిన బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ ను అంగన్వాడీ టీచర్లు, హెల్త్ డిపార్ట్మెంట్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మరియా, భూలక్ష్మి, రజిత, సుమతి, రజిని, సూపర్వైజర్ లత, ఏఎన్ఎం లావణ్య, ఆశా వర్కర్లు రమా, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తూర్పు శాసనసభ్యుని జన్మధిన వేడుకల

**వరంగల్,నేటిధాత్రి:** ప్రతినిత్యం తమ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్ నూరు నిండేళ్ల జీవించి ఆయురారోగ్యాలతో ఉండి ఇష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ప్రజా సేవ చేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జన్మదిన సందర్భంగా కరీమాబాద్ లోని రామస్వామి గుడి వద్ద కేక్ కట్ చేసి మాట్లాడినారు స్వదార్ కేరలో అనాథలకు పండ్లు పంచిపెట్టారు తమ నియోజక వర్గం అన్ని రంగాల అభివృద్ధి చేయుటకు తగిన శక్తి సామర్థ్యాలు భగవంతుడు కల్పించాలని ఆయన దేవతలను ప్రార్థించినాడు ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వనం మధు వగిలి శెట్టి అనిల్ కుమార్,వనం కుమార్, కందగట్ల సతీష్,కోరే కృష్ణ ఎండి సాదిక్,వంగరి సురేష్,మరుపల్ల గౌతమ్,సమి అక్మల్ దాసరి శ్రీను,లింగ బత్తుల రఘునాథ్,పోతరాజు యాదగిరి,గడ్డం రమేష్,ప్రశాంత్ గౌడ రాము, ఆర్పిలు,అడెపు శోభారాణి,గౌనె శారద,సరితా లతో పాటు సమైక్య ప్రతినిధులు పాల్గొన్నారు



## అర్చక సంఘం ప్రధాన

# కార్యదర్శిగా అభిలాష్ శర్మ

**కాజీపేట,నేటిధాత్రి:** ఉమ్మడి వరంగల్ జిల్లా అర్చక సంఘం ప్రధాన కార్యదర్శిగా రాగిచేడు అభిలాష్ శర్మ ఎన్నికయ్యారు. మడికొండలోని మెట్టుగుట్ట దేవస్థాన ప్రాంగణంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని సభ్యులు కొన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి గా అభిలాష్ శర్మ ఎన్నికైనట్లు అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అభిలాష్ శర్మను ఉద్యోగ జేఏసీ సభ్యులు శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు.





www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి



హసన్‌పర్తి నేటిధాత్రి నిత్యం సాధించాలనే తపనతో చదివితేనే ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని ములుగు జిల్లా ఏఎస్పి చెన్నూరి రమేష్ అన్నారు. హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నుండి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ యం యం ఎస్) సాధించిన 9మంది విద్యార్థులకు గురువారం ప్రధాన ఉపాధ్యాయులు పద్మ అధ్యక్షతన నిర్వహించిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐపిఎస్ అధికారి చెన్నూరి రమేష్, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్ పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఐపిఎస్ అధికారి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఎన్ ఎమ్మెంఎస్ స్కాలర్ షిప్ నుండి ప్రతీ సంవత్సరం 12వేల చొప్పున 4సంవత్సరాలు వస్తాయని వాటిని చదువు కోసం జాగ్రత్తగా ఖర్చు చేయాలని అదేవిధంగా లక్ష్యం పెట్టుకుని నిత్యం సాధించాలనే తపనతో చదువుకోవాలని అన్నారు. ధనం ఇదమ్ జగత్ కాకుండా జ్ఞానం ఇదమ్ జగత్ అనే సూక్తి తో రోజు కొత్త విషయాలు నేర్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. తను చదివిన పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. అనంతరం విద్యార్థులను శాలువాలు కప్పి పుస్తకాలను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో దికొండ బిక్షపతి, పాఠశాల అధ్యాపకులు రాములు, డి. శ్రీనివాస్, శ్యామల, శ్రీవేది, రాజయ్య, విద్యార్థుల తల్లి దండ్రులు, హెూప్ సంస్థ సభ్యులు ఆలేటి సత్య ప్రకాష్, ఓదెల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులను సన్మానించిన నాయకులు



మేడ్చల్ మల్కాజిగిరి, నేటిధాత్రిమల్కాజిగిరి నియోజకవర్గం లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రాచలం ఏర్పాటు చేసి బోనాల పండుగ శాంతియుతంగా జరుపుకోవడానికి విధులు నిర్వహించిన పోలీసు అధికారులను, సిఐ జగదీశ్వర్ రావు నుమాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ శాలువాల తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాముయాదవ్, సుధాకర్, శ్రీకాంత్, నర్సింగ్, సూరి, బాలరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకం అమలు చేయాలి



చిట్యాల, నేటిధాత్రి: ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి గత నెల 27 వ తారీఖున దళిత సాధికారికత పథకంపై దళిత మేధావులు నాయకులు మీరు సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని స్వాగతించ ము గతంలో తమరు దళితులకు హామీలను తుంగలో తొక్కారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా దళిత సాధికారిత పేరులో మీరు తీసుకుంటున్న నిర్ణయాలు చిత్తశుద్ధితో కూడిన వైఖరి ఉండాలని గతంలో చిత్తశుద్ధి తమరికి లోపించింది అనే విషయం మేము బహిరంగ పరిచాము దళితుల విషయంలో తమరు పక్క మోసము కేవలం నమ్మించి మోసం చేసిన సంఘటనలు గత రెండు దశాబ్దాల కాలంగా సాక్ష్యం ఉన్నాయి దళిత ముఖ్యమంత్రి హామీని నమ్మించి దళిత వర్గాల దాదాపు 13 సంవత్సరాల అండగా నిలబడ్డాయి తీరా రాష్ట్రం ఏర్పడగా తమరు పీఠంపై కూర్చొని దళిత వర్గాలకు తీవ్ర ద్రోహం చేశారు దళితుల వర్గాలలో ఉన్న వ్యతిరేకతను నిరసనను పసిగట్టి దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ అంటూ నమ్మించి మోసం చేశావు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసపూరితమైన పనులకు సరి అయిన గుణపాఠం చెప్పాలని చిట్యాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు మాదిగ డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం గెలిచిన తర్వాత ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం నిరుద్యోగ భృతి అన్నవ్ కానీ ఆములుపర్చ లేదు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మట్టెవాడ సమ్మయ్య నేరెళ్ల భద్రయ్య పర్లపల్లి సారయ్య సావాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటిన డి ఆర్ డి ఓ



నేటిధాత్రి భూపాలపల్లి. టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనములో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన డి ఆర్ డి ఓ పురుషోత్తం అనంతరం పల్లె ప్రకృతి వనం లో మొక్కలు నాటి నారు పార్క్ పార్క్ చుట్టూ కంచె ఏర్పాటు కొరకు ఏఈ కి ఫోన్ చేసి కంచె ఏర్పాటు కోసం అంచనా వేయమన్నారు దానికి సంబంధించిన బడ్జెట్ కలెక్టర్ తో మాట్లాడాలి ఇప్పిస్తానని స్థానిక సర్పంచ్ రవీందర్ కు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లబెల్లి రమ రవీందర్ ఎంపీ మల్లారెడ్డి ఎంపీడీవో చండీరాణి ఏపీఓ మాధవి ఈ సి రాములు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ వార్డు సభ్యులు గ్రామ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# మహిళ పై కోతులదాడి



నేటిధాత్రి, ఖానాపూర్ మండలంలోని. అశోక్. నగర్ గ్రామంలో ఒక మహిళా పై కోతుల దాడికి ఒకరికి గాయాలు, ఇంట్లోకి వచ్చి మరి మనుషుల మీద దాడి చేస్తున్నాయి. గ్రామానికి చెందిన పొనుగోటి పుష్పలత ఇంటి ఆవరణలో పనిచేస్తుండగా. కోతులు గుంపులుగా వచ్చి వారిని కరవడం జరిగింది. గతంలో కూడా ఇలాగే ఇండ్లలోకి కోతులు చొరబడి ఇంట్లో వస్తువులన్నీ పాడు చేయడం, మనుషులను కరవడం జరిగింది. గ్రామ సర్పంచ్ చొరవచూపి కోతుల బెడద నుండి గ్రామ ప్రజలను రక్షించాలని గ్రామ ప్రజలు కోరారు. కోతుల పట్టించి గ్రామానికి దూరంలో అడవిలో వదలాలని కోరారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేద్దాం



కరీంనగర్ జిల్లా, జమ్మికుంట, నేటిధాత్రి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాలని ఎఫ్ఎల్డిఐ రాష్ట్ర అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వి పార్క్ హెూటల్ లో గురువారం తెలంగాణ రాష్ట్ర స్థాయి వర్కింగ్ జర్నలిస్ట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెంకటేశ్వరరావు, తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జితేందర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలన్నారు. జర్నలిస్టుగా కొనసాగుతున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యం. ప్రమాదంలో మరణించిన జర్నలిస్ట్ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. అందరికీ ప్రతి నెల మూడు వేల రూపాయల గౌరవ వేతనంగా ఇవ్వాలన్నారు. జర్నలిస్టుగా పని చేస్తున్న వారికి డబుల్ బెడ్ రూమ్, ఇంటి స్థలం కేటాయించాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్యను అందించేందుకు జీవో జారీ చేయాలన్నారు. జర్నలిస్టు రంగంలో 20 సంవత్సరాల అనుభవం కలిగిన ప్రతి ఒక్కరికి వారు కోరుకున్న చోట ఎకరం స్థలం కేటాయించాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రతి జిల్లాలో ఉత్తమ జర్నలిస్టు ఎంపిక చేసి వారికి ప్రభుత్వ గౌరవంగా 50 వేల రూపాయలు చెల్లించాలన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం అయిన మీడియా.. నేడు దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటుందని. మీడియాకు పునర్వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులపై ఒక కమిటీ వేసి వారి సమస్యల పరిష్కారానికి దృష్టిసారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఏజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటయోగి రఘురాం, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్, జాతీయ కన్వీనర్ కూసం సారంగపాణి, ఉపాధ్యక్షులు మనసని కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి బియ్యాల కృష్ణ, అధికార ప్రతినిధి బీరం తేజోమూర్తి, వడ్డేపల్లి హనుమంతు, భవాని, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పులాల రవికుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దొగ్గల ప్రకాష్, అనంతరెడ్డి, పలు జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన గర్జనకు తరలి రావాలని ప్రియదర్శిని పిలుపు



రామన్నపేట నేటిదాత్రి యాదాద్రి జిల్లాభారతదేశంలో పేదరికము ఆర్థికపరమైన, సామాజిక పరమైన, ఉత్పత్తిలో భాగస్వాములై సంపదను సృష్టిస్తున్న బహుజనులు తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా అణచివేయబడుతున్నా దయనీయ పరిస్థితి నెలకొన్నదని, 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో ఈ ఉత్పత్తి కులాల జీవన విధానం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని, స్వయం పాలన అమలులోకి వచ్చే నాటికి తెలంగాణలో 85% ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ వర్గాలకు బహుజన సమాజం కోసం సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరున్నర సంవత్సరాల ఉన్నత ఉద్యోగ కాలాన్ని త్యాగం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం రాజీనామా చేసి రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ బహుజనుల కష్టాలను తెలుసుకుంటూ ప్రజా గొంతుకగా ముందుకు వస్తున్నందున తెలంగాణ యావత్ సమాజమంతా మద్దతుగా నిలవాలని మేడి రాణి ప్రియదర్శిని రామన్నపేట విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆగస్టు 8వ తారీఖున నల్లగొండ జిల్లా నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరగబోయే బహుజన గర్జనకు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై బహుజన సమాజ్ పార్టీలో చేరుతున్నందుకు నకిరేకల్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం



నేటిధాత్రి కమలాపూర్(వరంగల్ అర్బన్) తల్లి పాలు బిడ్డకు శ్రేష్ఠమని జిల్లా సంక్షేమ అధికారి ముత్యాల సబిత అన్నారు. తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం రోజున వంగపల్లి గ్రామంలోని స్థానిక పాఠశాలలో ఐసిడిఎస్ సిడిపివో సౌందర్య అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, అలాకుదరకుంటే గంటలోపు పట్టించాలని ముర్రు పాలలోనే ఇమ్యూనిటీ ఉన్నదని, బిడ్డ భవిష్యత్ లో రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుందని అన్నారు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు మాట్లాడుతూ బాలల రక్షణ మరియు సంరక్షణ కోసం పని చేస్తోంది, మరియు చట్టబద్ధత దత్తతని ప్రోత్సహిస్తుంది అని మరియు ఆపదలో ఉన్న పిల్లలు సంరక్షించుటకు 1098 చైల్డ్ లైన్ కి కాల్ చెయ్యాలి అని అన్నారు. సఖి అడ్మిన్ హైమ మాట్లాడుతు ఆపదలో ఉన్న మహిళ కి పునరావాసం కలిపిస్తూ మరియు వారికి కౌన్సిలింగ్ , వైద్య అందిస్తూ వారి కుటుంబ సమస్యలు ఉంటే 181 కి కాల్ చేయాలి అని సూచించారు, సఖి సెంటర్ వన్ స్టాప్ సెంటర్ హన్మకొండ లో నెలకొల్పాడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, డీసిపివో సంతోష్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శిరీష, సఖి వన్ స్టాప్ కేంద్రం అడ్మిన్ హైమావతి, లీగల్ కౌన్సిలర్ కవిత, వర్కర్ వినీల, అంగన్ వాడి టీచర్లు ప్రభావతి, పద్మ, లలిత మరియు గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు అండగా ప్రభుత్వం



ధర్మసాగర్, నేటిధాత్రి: తల్లిదండ్రులను కోల్పోయినా పిల్లలకు ప్రభుత్వం అండగా ఉంటుందని బాలల పరిరక్షణ విభాగం అధికారి మెరుగు శ్రీనివాస్ తెలిపారు. గురువారం అర్బన్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశాల మేరకు దేవునూర్ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను వారు ఐసిడిఎస్ సిడిపివో మధురిమతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు పిల్లల కుటుంబ స్థితిగతులను తెలుసుకొని వారికి బీసీ సంక్షేమ హాస్టల్లో అడ్మిషన్ లను ఇప్పిస్తామని తెలిపారు. పిల్లల బాగోగు కోసం పరితపిస్తున్న వారి నాన్నమ్మకు ధైర్యంగా ఉండాలని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ధర్మసాగర్ సెక్టార్ సూపర్వైజర్ అరుణ, సర్పంచ్ చిర్ర కవిత, అంగన్వాడీ టీచర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకం అమలు పట్ల సంబరాలు



నేటిధాత్రి. వీణవంకదళిత బంధు పథకం అమలు చేసేందుకు జి ఓ ను విడుదల చేయడం పట్ల వీణవంక మండల కేంద్రంలో దళితులు తెరాస నాయకులు హర్షం వ్యక్తం చేసారు. టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు ఎంపీపీ రేణుక, తిరు పతిరెడ్డి, సింగిల్విండో చైర్మన్ విజయ భాస్కర్, రెడ్డి సాధవరెడ్డి, ప్రభాకర్, శంకర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు,

# పల్లె ప్రగతి పనులను త్వరగా పూర్తి చేయాలి



దుగ్గొండి, నేటిధాత్రి : పల్లె ప్రగతి కార్యక్రమం లో సూచించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాలలో చేపడుతున్న పనులు, పల్లె ప్రకృతిలో గుర్తించిన పనుల పట్ల పంచాయితీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో ఎంపిడిఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పల్లె ప్రకృతి కార్యక్రమంలో గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీదర్ గౌడ్, ఏపీఓ విద్యావతి, పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిపాల్గొన్నారు.

# కరెంటు షాకుతో పాడిగేదె మృతి



నేటిధాత్రి, ఖానాపూర్ మండలంలో పాడిగేదె విద్యుత్ తీగలు తగిలి షాక్ తో మృతి చెందినట్లు చూడి మోహన్ రెడ్డి తెలిపారు. గేదె మేత మేసే క్రమంలో ఊరికి చివరగా ఉన్న పొలంలో మేస్తూ రైస్ మిల్లు దగ్గర అక్కడున్న ట్రాన్సుర్మ దగ్గర తీగలు తగిలి షాక్ కు గురై మృతి చెందినట్లు తెలిపారు. సుమారు 60 వేల వరకు ఉంటుందాని వారు తెలిపారు.

# బీసీలకు 10 లక్షలు ఇవ్వాలి



శాయంపేట, నేటిధాత్రి: రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉండి ఆర్థికంగా వెనుకబడిన బీసీలను ఆదుకోనిదానికి బంధు పథకం ప్రవేశపెట్టి పది లక్షల రూపాయలఆర్థిక సాయం తెలంగాణ ఇంటి పార్టీ ఉద్యమ రాష్ట్ర నాయకుడు దామెరకొండ కొమురయ్య అన్నారు. గత ఏడు సంవత్సరాలుగాదళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్, ఇంటికొక ఉద్యోగం, ఉద్యమకారులను పింఛన్లు ఇవ్వకుండా నొప్పి పెడుతూ, కక్షపూరితంగా బీసీ నాయకుడు అయిన ఈటల రాజేందర్ హుజరాబాద్ లో గెలవ కూడదని ఓట్ల కోసం దళిత బందు పథకాన్ని ప్రవేశపెట్టి మోసం చేస్తున్నారని అన్నారు. బీసీల ఓట్లతో పదవులు అనుభవిస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు బీసీల ప్రయోజనాల కొరకు పదవులకు రాజీనామాచేసి ఆర్థికంగా వెనుకబడిన బీసీ, ఎస్టీ, మైనారిటీ బంధు పథకాలు ప్రజలకు అందేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.

# రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి



నల్లబెల్లి-నేటి ధాత్రి: మండలంలోని గోవిందాపురం రంగాయచెరువు(మినీ రిజర్వాయర్)రైతుల సాగు నీటి అవసరం కోసం ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ చేతుల మీదిగా తూము స్వెట్టర్ లేపి గురువారం నీటిని విడుదల చేసారు.. ఈ సందర్భంగాఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుతం రంగాయ చెరువులో నీరు పూర్తి స్థాయిలో ఉన్నప్పటికీ ఒక్క సారిగా వర్షాలు కురవడం ఆగిపోయి నందున రైతులు ఉన్న నీటిని. జాగ్రత్తగా వాడుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరివేదుల వెంకట్ రెడ్డి, మద్ది వేడారం ట్రస్ట్ చైర్మెన్ చిట్యాల సీతరాం రెడ్డి, మండల నాయకులు మామిడ్ల చిన్న మోహన్ రెడ్డి, నీటి సంఘము చైర్మన్ మామి%శీ%డ్ల రవిందర్ రెడ్డి, రాంచెంద్రారెడ్డి, ఇరిగేషన్ %ూ.జు ఎం%. యాజిదాని, రైతులు చిట్యాల ఉపేందర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు గౌడ బంధు ప్రకటించాలి



కాజీపేట, నేటిధాత్రి:సీఎం కేసీఆర్ దళితుల సంక్షేమం కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన విధంగానే గీత కార్మికుల కోసం గౌడ బంధును ప్రకటించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గౌని సాంబయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కాజీపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబపోషణ కోసం నిత్యం గీత కార్మికులు చావుకు ఎదురెల్లి కత్తి మీద సాములా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నూటికి 90 శాతం మంది గీత కార్మికులు రెక్కాడితే గాని బుక్క నోటికి అందని పరిస్థితుల్లో జీవిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం గీతా కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని గీత కార్మికుల సంక్షేమం కోసం గౌడ బంధు పథకాన్ని ప్రవేశపెట్టి వారిని ఆదుకోవాలని కోరారు. తాటి చెట్టు ఎక్కే ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ లు అందివ్వాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. తాటి చెట్లు పొడవుగా ఉండటం వలన గౌడ కార్మికులు వాటి పై నుంచి పడి మరణిస్తూ ఉండడంతో గౌడ యువకులు భయంతో కులవృత్తిని వీడి పట్నం బాట పడుతున్నారని, కావున ప్రభుత్వం ప్రతి గ్రామంలో 10 ఎకరాల భూమిని గీత కార్మికుల కోసం కొనుగోలు చేసి, పొట్టి రకం తాటి చెట్ల మొక్కలను అందించాలని కోరారు.

# ఆయిల్ ఫామ్ నర్సరీని సందర్శించిన ప్రజాప్రతినిధులు



చెన్నారావుపేట-నేటిధాత్రి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ నర్సరీని ప్రజా ప్రతినిధులు గురువారం సందర్శించారు. ఎంపీపీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు, చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్, జెడ్పిటిసి బానోత్ పత్తి నాయక్, నెక్కొండ ఎంపీపీ జాటోత్ రమేష్, జడ్పిటిసి జాటోత్ సరోజన కిషన్ నాయక్, దుగ్గొండి ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, హార్టికల్చర్ అధికారి అఖిల్, డాక్టర్ భానోత్ హరి శంకర్ లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. ఆయిల్ ఫామ్ నర్సరీ లోని మొక్కల పెంపకం చాలా బాగుందని ఆయిల్ ఫామ్ తోటలను రైతులు పెంపకం చేస్తే రైతులకు అధిక లాభాలు పొందుతారు అక్కడి వారిని తెలుసుకున్నారు

నేటిధాత్రి

# దళిత ద్రోహి ఎమ్మెల్యే ధర్మారెడ్డి రాజీనామా చేయాలి

## యూత్ కాంగ్రెస్ వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ డిమాండ్.

నడికూడ,నేటిధాత్రి:పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దళితుల ద్రోహి రాజీనామా చేయాలి రాజీనామా చేస్తే పరకాల నియోజకవర్గానికి రెండు వేల కోట్లు నిధులు వస్తాయని పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని అదేవిధంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి పక్క నియోజకవర్గమైన కమలాపూర్ లో దళిత బంధు ఇస్తామని చెప్పుకుంటూ ఏ విధంగా ప్రచారం చేస్తున్నాడు పరకాల నియోజకవర్గ దళితులందరూ కూడా దళిత బంధు అమలు చేయాలి ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు అందజేయాలి కానీ పరకాల నియోజకవర్గం వదిలిపెట్టి కేవలం ఓట్ల కోసం తన సొంత కాంట్రాక్ట్ నిధుల కోసం రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు పరకాల ప్రాంత ప్రజలు నీకు ఓట్లేసి గెలిపించినందుకు మీరు చేసుకున్నదే పాపమా ఎక్కడలేని విధంగా పరకాల నియోజకవర్గ ప్రజల నీకు రెండు సార్లు గెలిపించి నా విషయాన్ని మర్చిపోయారా అయినా మీకు దళితులు అంటే గిట్టదు కదా ఎందుకంటే ఆనాడు రెడ్డి గర్జన సభలో అక్షరం ముక్క రాని వాళ్ళు అధికారుల లై కూర్చున్నారు అంటూ దళితులను కించపరిచే విధంగా మీరు మాట్లాడారు కదా అందుకే ఆ అక్షరం ఇప్పుడు ఆయుధం గా మారుతుంది దళిత బంధు ఇచ్చేవరకు నీ వెంట పడుతుంది కనీసం దళితులకు మూడు ఎకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ ఈ అటువంటి దుర్మార్గపు పాలన మీరు చేస్తున్నారు అదేవిధంగా గా అభివృద్ధి చెందాలంటే మీరు రాజీనామా చేయాలి మీ రాజీనామాతో నాన్న పరకాల నియోజకవర్గానికి రెండు వేల కోట్లు నిధులు వస్తే ప్రతి మండలంలో ప్రభుత్వ హాస్పిటల్ లో జూనియర్ కాలేజీలు డ్రైనేజీ సిసి రోడ్లు అనేక రకాల అభివృద్ధి పనులు చేసుకోవచ్చు అదేవిధంగా పరకాలలో ఒక డిగ్రీ కాలేజీ భవనం వంద పడకల హాస్పిటల్ క్రీడాకారులకు మినీ స్టేడియం దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చలి వాగు చెక్ డాం అదేవిధంగా ప్రతి పేదవాడికి డబల్ బెడ్ రూమ్ మూడెకరాల భూమి అన్ని అమలు అవుతాయి మరియు యు.కె రకాల అమరవీరుల జిల్లాగా ఏర్పడుతుంది అభివృద్ధి జరుగుతుంది అంతగా అనుకుంటే ఆ రెండు వేల కోట్ల నిధులు కూడా మీరే కాంటాక్ట్ తీసుకుని పనులు చేయించండి అట్ల కూడా మీకు కమిషన్ మిగులుతుంది కాబట్టి ఇ తక్షణమే పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రాజీనామా చేయాలి ఆనాడు కాంగ్రెస్ పార్టీ తోటి దళితులకు మేలు జరిగింది ఇందిరమ్మ గరీబీ హటావో అంటూ దళితులకు మేలు చేసి దున్ను కోవడానికి భూములు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి అనేక రకాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి దళితులు అందరికీ కాంగ్రెస్ పార్టీతో న్యాయం జరిగింది ఈనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు



పన్నెండు వందల మంది విద్యార్థుల బలిదానలను చూడలేక చెల్లించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కానీ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థి బలిదానాల తో కూడిన శవాల మీద కూర్చుండి పరిపాలిస్తున్న టువంటి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మొట్ట మొదటి ముఖ్యమంత్రి దళితుడే నని దళితులను అనేక రకాలుగా అభివృద్ధి చేస్తానని ప్రగాఢ లోపలికి అనేక రకాల దళితులను ఇబ్బందులకు గురి చేస్తూ దళితులకు కనీసం మంత్రి పదవులు ఇచ్చి కూడా గుంజుకున్నా దుర్మార్గ పాలన కెసిఆర్ చేస్తున్నారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో దళితులపై దాడులు అరాచకాలు చేస్తున్నారు గడిల దొరలు పరిపాలిస్తున్నారు ఇవన్నీ మోసాలే సరిపోక మరోసారి దళితులను మోసం చేయడానికి దళిత బంధు అనే పేరుతో ఓట్లు దండుకునే ఈ ప్రయత్నంలో ఉన్నారు హుజురాబాద్ ఎన్నికల కోసం నమోదు చేస్తూ నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి దళితులు అందరికీ దళిత బందు అమలు చేయాలని అది కూడా ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నాము ఒకవేళ అమలు చేయకపోతే తెలంగాణ రాష్ట్రం లో నూతనంగా ఎన్నికైన టువంటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దళితులకు జరుగుతున్నటువంటి అన్యాయాలను అక్రమాలను టిఆర్ఎస్ ప్రభుత్వం పై నిలదీస్తూ దళితులు అందరికీ న్యాయం జరగడం కోసం దళిత దండోరా కార్యక్రమాన్ని తీసుకున్నారు ఈ కార్యక్రమం అం రాష్ట్ర ప్రభుత్వం దళితులకు చేసినటువంటి అన్యాయాన్ని అక్రమాలను నిలదీస్తూ ప్రజల్లోకి తీసుకెళ్తాం మీ భరతం పట్టి పంపడం కోసం కెసిఆర్ పతనం మొదలైందని మరోసారి నడిపించడానికి సన్నద్ధము అని యూత్ కాంగ్రెస్ వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బుర్ర దేవేందర్ ఎం పి టి సి చందుపట్ల రాజిరెడ్డి బాసాని సుమన్ పోరండ్ల వేణు కుమార్ బలభద్ర రాజు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రం ఏర్పాటు

- కార్మిక శాఖ సహకారంతో శిక్షణా అందించనున్న ఎన్ఏసి సెంటర్
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట, నేటిధాత్రి:** నియోజకవర్గంలోని మహిళలు ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ ఏ సి) , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో 18 నుండి 45 సంవత్సరాల లోపు వివాహిత లేదా అవివాహితుల మహిళా అభ్యర్థినిలకు టైలరింగ్ కోర్సులో 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు,శిక్షణ పూర్తి అయిన వెంటనే అభ్యర్థులకు కుట్టు మిషన్లు అందజేయబడున ని వివరించారు. శిక్షణ కోసం ఆసక్తి గల మహిళల నుండి అప్లికేషన్స్ కొరకు దరఖాస్తు కోరడమైనదని ఎన్ఏసి

**3 నెలలు శిక్షణ పూర్తైన వెంటనే కుట్టుమిషన్ తో పాటు ఎన్ఏసి స్కిల్ టెక్నిషియన్ సర్టిఫికెట్ ను కూడా అందజేయబడను**

**పూర్తి పేరు: టైలరింగ్. శిక్షణా కాలం: 3 నెలలు.**

అర్హత వయస్సు: 18-45 సం.లు,
సంప్రదించు ఫోన్ నెం: 9390869321,
దరఖాస్తుకు కావలసిన పత్రాలు:

1. **రేషన్ కార్డు,**
2. **లేబర్ కార్డ్,**
3. **స్టడీ సర్టిఫికెట్లు,**
4. **ఆధార్ కార్డు,**
5. **లేబర్ కార్డుదారుని ఆధార్ కార్డు,**
6. **ఫోటోలు- 4,**
7. **బ్యాంక్ అకౌంట్.**

ఆసక్తిగల మహిళా అభ్యర్దినిలు పైన తెలుపబడిన డాక్యుమెంట్లతో నర్సంపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సమర్పించాలి. ట్రైనింగ్ లో ఎలాంటి భోజన వసతి కల్పించబడదు. దరఖాస్తు చివరితేది - 13-08-2021(శుక్రవారం). కావున ఎన్ఏసి ద్వారా ఇచ్చే ఈ శిక్షణను నియోజకవర్గంలోని మహిళలు, యువతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.



వరంగల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియచేశారని దీనికి గాను లేబర్ డిపార్ట్ మెంటు నుండి జారీ చేయబడిన కార్డు దారుల యొక్క డిపెండెంటు అర్హులని పేర్కొన్నారు.

# అర్చక సంఘం ప్రధాన కార్యదర్శిగా దేవగిరి అనిల్ శర్మ



పాలకుర్తి:(జనగామ)నేటిధాత్రి: ఉమ్మడి వరంగల్ జిల్లా అర్చక సంఘం ప్రధాన కార్యదర్శిగా దేవగిరి అనిల్ శర్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జే ఏ సి కన్వీనర్ డి.వి.అర్.శర్మ తెలియచేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లా అర్చక సంఘం మరియు ఉద్యోగ సంఘం ఎన్నికలు మడికొండ శ్రీ మెట్టుగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనిల్ శర్మని వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగ సంఘం నాయకులు బేతి రంగారెడ్డి. వరంగల్ ఉమ్మడి జిల్లా టీ ఎన్ జీ ఓ నాయకులు ఉమ్మడి జిల్లా అర్చక ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ విగ్రహ ఆవిష్కరణ




కూకట్పల్లి,(నేటి ధాత్రి: కెపిహెచ్ బీ రోడ్ నెంబర్ 1లో నూతనంగా నిర్మించిన గాంధీ మహాత్ముని విగ్రహం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవిష్కరించారుఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అహింస నే ఆయుధంగా సత్య మార్గంలో వెళ్లి దేశా నికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహా త్మాగాంధీ సేవలను ఎన్నటికీ మర్చి పోలేనీ వని. తల్లిదండ్రుల తర్వాత దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన మహాత్మాగాంధీకి అంతటి గౌరవం ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఉందని ఆయన అన్నారు. అందుకే సొంత నిధులతో ఇదివరకు ఉన్న గాంధీ విగ్రహం స్థానంలో. కొత్తగా అత్యంత సుందరంగా మహాత్ముని విగ్రహం రూపొందించామని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఆసియాలోనే అతి పెద్ద కాలనీ కేపీహెచ్బీ కాలనీనీ. వేల కోట్ల రూపా యలతో అభివృ ద్ధి చేస్తున్నామని ఎంతో మంది మంత్రులు.. కేంద్ర మంత్రులు వచ్చినా కూడా పట్టించుకు న్న పాపాన పోలేదని, 1983 లో నిర్మించిన కేపీహెచ్బీ కాలనీ ముఖ ద్వారం అత్యంత సుందరంగా తీర్చిదిద్ది ...ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడం కెసిఆర్ సారధ్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వము ముందంజలో ఉందని అనడం లో ఎటువంటి సందేహం లేదనిఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలోకూకట్పల్లి నియోజకర్గంటీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా. కార్పొరేటర్లు జిహెచ్ఎంసి అధికారులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్రను విమర్శించడం సరికాదు

## సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కామిడి రత్నకర్ రెడ్డి



**చిట్యాల,నేటిధాత్రి:** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తూ సంక్షేమ రంగంలో ముందువరుసలో ఉంచుతున్న గండ్ర వెంకటరమణా రెడ్డి ని విమర్శించడం సరికాదని చిట్యాల మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కామెడీ రత్నాకర్ రెడ్డి అన్నారు గురువారం చిట్యాల మండల కేంద్రంలో కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ ప్రజల మధ్యలో ఉంటూ అందరి మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే గండ్ర అని ఆయన కొనియాడారు భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక మైనటువంటి నిధులు మంజూరు చేస్తూ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నాడని ఆయన అన్నారు వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు గండ్ర వెంకట రమణా రెడ్డి ని విమర్శించే ముందు నీవు ఎన్నిపార్టీలు మారుతూ కండువాలు మారుస్తున్నావు తెలుసుకొని మాట్లాడాలని దావు వీరారెడ్డి అన్నారు ప్రజల కోసం పని చేసే నాయకుడు రమణారెడ్డి అని అన్నారు ఈ సమావేశంలో మండల నాయకులు పువ్వా టి వెంకటేశ్వర్లు పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి పాండు రాలా స్వామి ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ కర్రి అశోక్ రెడ్డి గుర్రం తిరుపతి గౌడ్ పుట్టపాక మహేందర్ పెరుమండ్ల రవీందర్ దామెర రాజు ల ఆరెపల్లి మల్లయ్య నరసింహ రాములు తో పాటు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

# బంధు పథకం కొరకు అన్ని వర్గాల నుండి డిమాండ్

- అందరు మంచిగ ఉండాలి. అందుట్లో మనం మంచిగ ఉండాలి
- అభివృద్ధి ఫలాలు అందరికి అందాలి.
- ఒకరికి ఇస్తుంటే మరొకరు ఆశపడవలసిందే.
- ఇస్తుంటే ఎవరైనా కాదనలేరు కదా.
- లాభం అన్ని వర్గాలకు జరగాలి. .అదే ప్రజాస్వామ్యమం.
- టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ ఆశాభావం.



**డెస్క్,నేటిధాత్రి:** ముఖ్యమంత్రి దళిత బంధు ప్రవేశ పెట్టడంతో అన్ని వర్గాల నుండి తమకు కూడ వర్తింప జేయలని డిమాండ్ పెరుగుతుంద ని ఆశ అనేటిది అందరికి ఉంటుందని ప్రజాస్వామ్య%శీ% లో అభివృద్ధి ఫలాలు అందరికి సమానంగా దక్కాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి కొత్తగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం అన్ని వర్గాలకు కూడ వర్తింపజేయాలని డిమాండ్ పెరుగుతున్న దని సాదిక్ పేర్కొన్నారు. వెరసి ప్రభుత్వం దళిత బంధు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆయా వర్గాల నుండి తమ తమ ప్రతినిధులు నుండి వత్తిడి పెరుగుతుందని కోరుతున్నారని సాదిక్ తెలిపారు. ఇప్పటికే బీద పరిస్థితిలో ఉన్న ముస్లిం సమాజం బీసీలు ఎస్టీలు కూడ తమకు కూడ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అడగంధి అమ్మా అయిన పెట్టదు అనే నానుడితో అన్ని వర్గాలు ప్రభుత్వం పై వత్తిడి పెంచు తున్నార ని పేర్కొన్నారు. ఏదిఏమైనా అభివృద్ధి ఫలాలు అందరికి సమానంగా అందినప్పుడే విమర్శలకు తావు ఉండదని సాదిక్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. దళిత బంధు ఏ రకంగా ఉండబోతుంది దింట్లో అందరికి అందుతుంద రాష్ట్ర మొత్తంలో వర్తింప జేస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం ప్రభుత్వ విధానం కొరకు వేసిచూసే అవసరం ఉందని సాదిక్ ఈ సంధర్భంగా నొక్కి చెప్పారు.

# ఆర్థికంగా ఎదుగుందుకే వడ్డీలేని రుణాలు



వీణవంక,నేటిధాత్రి: మహిళలు పురుషులతో సమానంగా ఎదిగేందుకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తుందని ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు స్వశక్తి మహిళలకు జరిగిన అవగాహన సదస్సు వారు మాట్లాడారు మహిళలు వివిధ రంగాల్లో ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదిగేందుకు మహిళలు వివిధ రంగాల్లో ఉపాధి పొందుతూ ఆర్థిక ఎదిగేందుకు ప్రభుత్వం మహిళా సంఘాలు ఏర్పాటు చేసి రుణాలు అందిస్తున్నామన్నారు వీటిని సద్వినియోగం చేసుకుంటూ కుటుంబ పోషణలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు రెండు రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని సంఘాలకు 15 కోట్లు వడ్డీలేని రుణాలను అందించడం జరుగుతుందని అన్నారు రానున్న ఎన్నికల్లో కార్ గుర్తుకు ఓటు వేసి కెసిఆర్ ను ఆశీర్వదించాలని అన్నారు ఈ సమావేశంలో ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి మార్కెట్ చైర్మన్ బాల కిషన్ రావు పి ఎస్ పి చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి రెడ్డి ఏపీఎం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# నట్టల నివారణ మందుల పంపిణీ

## సద్వినియోగం చేసుకోవాలన్న వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. శ్రీప్రియ.



**వెల్గటూర్(జగిత్యాల జిల్లా),నేటిధాత్రి:** వెల్గటూర్ మండలంలో అన్ని గ్రామాల్లో నేటి నుండి 13వ తేదీ వరకు పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ శ్రీప్రియ తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమయములో పశువులకు వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉన్నందున పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో ఆయా తేదీలలో ఈ కార్యక్రమం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించి ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

# 104 ఉద్యోగస్తులను బాధ్యతగా ఆదుకుంటాం

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ 104 మాజీ అధ్యక్షులు సి.ఐ.టి.యు యూనియన్

హైదరాబాద్ ,నేటిధాత్రి: కోటి లోని 104 రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యాలయంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ 104 ఉద్యోగస్తుల యూనియన్ మాజీ అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన 104 ఉద్యోగస్తులు జోగిని ప్రభాకర్ కుటుంబానికి ప్రస్తుత ఉద్యోగస్తులు దేవేందర్ , శాంతి వర్ధన్ , స్వామి, భాస్కర్, జాన్సన్ ఏ.ఎమ్ యూనియన్ నాయకుల సహకారంతో మరియు మాజీ ఉద్యోగస్తులు కలిసి వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మేము ఇంకా చేయవలసింది ఉంది . మా సహా ఉద్యోగి అయినా జోగిని ప్రభాకర్ కుటుంబానికి వారి పిల్లలకి ఎల్లప్పుడూ మా ఉద్యోగస్తులు, మాజీ ఉద్యోగస్థులు, వారి పిల్లల పై చదువులకు మరియు వారి కుటుంబానికి ఏ కష్టం ఉన్నా వారిని తప్పకుండా మేము అందరమూ అదుకుంటాము . 104 సంస్థ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు పెట్టినారు. కానీ ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. రాష్ట్ర ప్రజలకు అందాల్సిన ఎన్నో సేవలు ఇప్పుడు అందట్లేదు. ఒకప్పుడు రాష్ట్రం అంతటా విస్తరించి ఉన్న ఈ సేవలు. ఇప్పుడు చాలా వరకు తగ్గిపోయాయి . ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించి . 2008 వ సంవత్సరంలో ఏ విధంగా అయితే రాష్ట్ర ప్రజలకు సేవలు అందించిన విధంగా మరియు అంత కంటే కూడా ఎక్కువగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఇంకా కొంతమందిని ఉద్యోగస్తులను తీసుకుని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ. 2008 వ సంవత్సరం నుండి ఈ 104 లో పనిచేస్తున్న మా ఉద్యోగులకు గవర్నమెంటు ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం జోగిని ప్రభాకర్ భార్యకు గవర్నమెంట్ సంస్థలో ఆమె చదువుకున్న చదువు అనుగుణంగా మంచి ఉద్యోగం కల్పించి వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది . వారి పిల్లల చదువులో కూడా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఉద్యోగులు మరియు మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# నాట్టల నివారణ మందుల పంపిణీ



**చెన్నారావుపేట,నేటిధాత్రి:** గొర్రెల మేకలకు నాట్టల నివారణ మందుల పంపిణీ చేయనున్నట్లు వెటర్నరీ డాక్టర్ మంజిలాల్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గొర్రెల మేకల పెంపకదారులు 6వతేది నుండి 13వ తేదీవరకు ఖాదర్ పేట జల్లి గొల్లపల్లె వల్య తండా ఉప్పరపల్లి 17 తేదీన అమీనాబాద్ ధర్మ తండా పాపయ్యపేట అమృతాండ పత్తినాయక్ తండా 9వ తేదీ చెన్నారావు పేట జోజి పేట బాపునగర్ శంకరం తండా లింగాపురం భోజర్వ్ పుల్లయ్య బోడు తండా లింగగిరి తోపానగడ్డ తండా11వతేది ఎల్లయగూడెం బోడమణిక్య చెరువు కొమ్ముతాండా కొనాపురం 12న కొనాపురం అక్కల్ చెడ 13న తిమ్మరాయన్ పహాడ్ గొల్లభమల తండా సూర్యాపేట తండా గ్రామాల్లోని గొర్రెల మేకల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు నాట్టల నివారణ మందుల గొర్రెలు మేకలకు తప్పని సరిగా వెయిలించాలి అన్నారు

# సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి పత్రం



**శాయంపేట,నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రంలోని 14వ వార్డు దళిత కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని శాయంపేట ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తికి వినతి పత్రం సమర్పించిన వైయస్సార్ టిపి నాయకులు మారపెల్లి సుధాకర్. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వాలు పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తూ పల్లె ప్రగతి హరితహారం స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలు ప్రవేశ పెట్టిన పాలకుల నిర్లక్ష్యం సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. దళిత కాలనీ 14 వ వార్డులో గత కొద్ది రోజుల క్రిత మాలపల్లి రామయ్య ఇంటి నుండి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ వరకు సైడ్ కాలువ నిర్మాణం కొరకు పనులను ప్రారంభించి అలాగే వదిలేశారని, దీంతో చిన్న పిల్లలు అటు ఇటు ఆడుతున్న సమయంలో సైడు కాలువలో పడి గాయాల పాలు అవ్వడం, వృద్ధులు నడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పనులను త్వరగా పూర్తి చేసి అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవో ను కోరినట్లు తెలిపారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999